



/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

కరీంనగర్
ఆదివారం
12-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 284
పేజీలు : 8

KARIMNAGAR | HYDERABAD | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


అశ్వయుజ మాసం, ఆదివారం, తిథి. చతుర్దశి మ.12.45 వరకు, నక్షత్రం: స్వాతి, ఉ:01.47 వరకు, వర్జ్యం: ఉ.08.34-10.12 వరకు, దుర్ముహూర్తం: ఉ.04.07-04.52 వరకు, రాహుకాలం: మ.04.13-05.37 వరకు



## చికున్ గున్యాకు తొలి వ్యాక్సిన్

**న్యూఢిల్లీ, నవంబర్ 11 :** చికున్ గున్యాకు తొలిసారిగా వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చిం ది. ఇక్స్‌చిక్ పేరిట రూపొందిన ఈ వ్యాక్సిన్‌కు అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) అనుమతించింది. 18 ఏళ్లు, ఆ పైబడిన

..మిగతా 2లో

## చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి



### రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు : సీఎం

**హైదరాబాద్, నవంబర్ 11 (మనం న్యూస్):** దీపావళి పండుగను పురస్కరించుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారద్రోలే వెలుగుల పండుగగా దీపావళికి హిందూ సంస్కృతిలో విశేషమైన ప్రాశస్త్యమున్నదన్నారు. జీవానికి సంకేతమైన అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించి నూతనోత్తేజంతో ముందడుగు వేసేలా ప్రేరణనిస్తాయని తెలిపారు. మనలో అంతర్జ్యోతి వెలిగినప్పుడే జీవితం పట్ల స్పష్టత ఏర్పడి ప్రతి రోజు పండుగలా

..మిగతా 2లో




చంద్రమోహన్ మృతి పట్ల సినీ, రాజకీయ ప్రముఖుల సంతాపం
సోమవారం హైదరాబాద్‌లో
చంద్రమోహన్ అంత్యక్రియలు జరగనున్నాయి..

2

# ఎస్సీ వర్గీకరణకు త్వరలోనే కమిటీ



## బీఆర్ఎస్, కాంగ్రెస్ మాదిగ విరోధులు..

- మాదిగల పోరాటానికి మా సంపూర్ణ మద్దతు
- చట్టపరంగా చిక్కులు లేకుండా న్యాయం
- సామాజిక న్యాయానికి బీజేపీ కట్టుబడి వుంది
- 30 ఏళ్లుగా ఒకే లక్ష్యం కోసం పోరాడుతున్న వ్యక్తి
- మందకృష్ణ మాదిగను అభినందించిన ప్రధాని మోడీ
- దళిత సీఎం అంటూ మోసం చేసిన కేసీఆర్
- అంబేద్కర్‌ను ఓడించి అవమానించిన కాంగ్రెస్
- మాదిగ విశ్వరూప సభలో ప్రధాని మోదీ వెల్లడి

ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నాం. మాదిగలకు న్యాయం చేస్తాం. ఎస్సీ వర్గీకరణ కోసం త్వరలోనే కమిటీ వేస్తాం. ఎస్సీ వర్గీకరణం కోసం జరుగుతున్న పోరాటానికి మా మద్దతు ఉంటుంది. మీ మాదిగ సామాజిక సామాజిక వర్గానికి న్యాయం జరగాలన్నదే మా ఆకాంక్ష. ఈ పోరాటంలో మందకృష్ణ నా నాయకుడు.. నేను ఆయన అసిస్టెంట్‌ను. అన్ని వర్గాలకు న్యాయం.. బీజేపీ లక్ష్యం. - ప్రధాని

2



## మాదిగల్ని సమాజంలో మనుషులుగా చూడలేదు

- మేము ఎదురైతే దూరం దూరం వెళ్లేవారు..
- ఎన్నో ఛీత్కారాలు ఎదుర్కొన్నాం
- సమాజాంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాం
- మోడీ సభలో మంద కృష్ణ మాదిగ భావోద్వేగం
- ఓదార్చి అనునయించిన ప్రధాని మోడీ



### మందకృష్ణ మాదిగ.. నా చిన్న తమ్ముడు

# కేసీఆర్‌కు ఓటమి దయ్యం పట్టింది..



- ప్రాజెక్టు డిజైనింగ్ పేరిట ప్రజలను పరేషాన్ చేస్తుండు..
- తెలంగాణ ఆత్మ గౌరవాన్ని నిలబెట్టింది కాకానే
- బెల్లంపల్లి, చెన్నూరులో బిఆర్ఎస్‌ను భూస్థాపితం చేయాలి
- నేతకానిలకు సముచిత న్యాయం కల్పిస్తాం
- బెల్లంపల్లి విజయభేరి సభలో రేవంత్ రెడ్డి

**మంచిర్యాల, నవంబర్ 11 (మనం ప్రతినిధి):** ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఓటమి భయంతో దయ్యం పట్టిందని, ప్రాజెక్టుల డిజైనింగ్ పేరుతో ప్రజలను పరేషాన్ చేస్తున్నాడని టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ఆత్మ గౌరవాన్ని నిలబెట్టింది వెంకటస్వామి అని, బెల్లంపల్లి చెన్నూరులో బిఆర్ఎస్‌ను భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం బెల్లంపల్లిలో ఏర్పాటుచేసిన విజయభేరి సభలో పాల్గొన్న ఆయన చెన్నూర్ అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి అభ్యర్థి గడ్డం వినోద్‌లను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్రం మొత్తం కాంగ్రెస్ వైపు చూస్తుందని రాష్ట్రంలో కాంగ్రెస్ హవా చూసి బిఆర్ఎస్ నాయకులు ఖంగు తింటున్నారన్నారు. వైఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తుమ్మిడి హెట్టి వద్ద ప్రాణహిత నదిపై 38వేల 500కోట్లతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరుతో ప్రాజెక్టును ప్రారంభిస్తే దాన్ని కాదని కేసీఆర్ తన స్వార్థంతో అంచనా వ్యయాన్ని ఒక లక్ష 50 వేల కోట్లకు పెంచి, మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మించారని, అది పేక మేడలా కూలిపోయిందన్నారు. బుద్ధిమంతులందరూ కలిసి పందిరి వేస్తే పేకా పేడ తగిలి కూలిపోయిన చందంగా కెసిఆర్ చేసిన పని ఉందని ఎద్దేవా చేశారు. కమీషన్ల కోసం కక్కుర్తి పడితే మేడిగడ్డ, కుంగిపోయిందని, అన్నారం

..మిగతా 6లో



## మధ్యప్రదేశ్‌లో బిజెపి ఎన్నికల మేనిఫెస్టో విడుదల

**భోపాల్, నవంబర్ 11 :** ఈ నెల 17న జరగనున్న మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల కోసం భారతీయ జనతా పార్టీ శనివారం తన మేనిఫెస్టోను విడుదల చేసింది. గోధుమలకు కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2,700, వరి ధాన్యానికి రూ.3,100లు

..మిగతా 2లో


# అభివృద్ధి సంక్షేమం చూసి ఓటేయండి

- కాంగ్రెస్ అసమర్థతకు కర్నాటకే నిదర్శనం
- 65 ఏండ్ల గోసకు 9సం. చరమగీతం పాడాం
- కాళేశ్వర జలాలతో పెన్‌పహాడ్ మండలం సస్యశ్యామలం
- ఎన్నికల ప్రచారంలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి




# కేసీఆర్.. ఎవరు సన్నాసో తేల్చు

- నీ అఫిడవిట్‌కు ధరణి రికార్డుకు తేడా ఉంది
- ఇప్పుడేమంటావ్.. రైతులను ధరణి అరిగోస పెడుతుంది నిజం కాదా..?
- బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ సీఎం కావడం తథ్యం
- కాంగ్రెస్‌కు ప్రజల్లో ఇమేజ్ లేదు.. బీఆర్ఎస్‌ను ఓడించేది బీజేపీనే
- బిఆర్ఎస్ ఓడే స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు కెసిఆర్ కాసులు పంపుతున్నాడు
- డబ్బులకు అమ్ముడుపోయే కాంగ్రెస్, బిఆర్ఎస్‌ను తరిమికొట్టండి
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్






## బీఆర్ఎస్‌ను గద్దె దించుదాం

- భూనిర్వాసితులకు న్యాయం చేస్తాం
- పెప్పర్ స్ప్రేతో దాడి చేస్తే మతి భ్రమిస్తుందా
- సెంటిమెంట్‌కు హుస్నాబాద్ డేవలప్‌మెంట్‌కు సిద్దిపేటనా
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్

వివరాలు.. 7లో



## సూరత్‌లో ప్రయాణికుల తొక్కిసలాట..

### పలువురికి అస్వస్థత!

**సూరత్, నవంబర్ 11 :** గుజరాత్, దేశవ్యాప్తంగా దీపావళి సందడి నెలకొంది. గ్రామాలకు వెళ్లేవారితో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లను రద్దీగా మారాయి. ఈ

..మిగతా 2లో

**మంచిమాట**

నేను అనే ఆత్మాభిమానం
ఎంత ఎత్తుకు తీసుకు
వెళుతుందో
నేనే అనే అహంకారం
అంత పాతాళానికి
దిగజారుస్తుంది.

**శుభోదయం**

# మళ్లీ వచ్చేది మేమే



- వచ్చే ఐదేళ్లలో హైదరాబాద్‌లో 24 గంటలు మంచినీళ్ల సరఫరా చేస్తాం
- రాబోయే రోజుల్లో ట్రాఫిక్ సమస్యను తగ్గిస్తాం.. మెట్రోను మరింత విస్తరిస్తాం: కేటీఆర్

**హైదరాబాద్, నవంబర్ 11 (మనం న్యూస్):** డిసెంబర్ 3న మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని, వచ్చే ఐదేళ్లలో హైదరాబాద్‌లో 24 గంటలు

..మిగతా 2లో

# ఎస్సీ వర్గీకరణకు త్వరలోనే కమిటీ



## మాదిగల్ని సమాజంలో మనుషులుగా చూడలేదు

హైదరాబాద్, నవంబర్ 11 (మనం న్యూస్): మాదిగల్ని సమాజంలో మనుషులుగా చూడలేదని, తాము ఎదురైతే దూరం దూరం వెళ్లేవారంటూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సంచలన వ్యాఖ్యలు చేశారు. పశువుల కంటే హీనంగా సమాజం తమను చూసిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటుచేసిన మాదిగల తరఫున మాదిగల విశ్వరూప సభకు హాజరైన ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. తాము ఊహించని కల అన్నారు. సమాజంలో తమను హీనంగా చూసిన రోజు నుంచి, మనల్ని గుర్తించి, మన సమస్యల్ని తెలుసుకునేందుకు దేశానికి పెద్దన్న అయిన ప్రధాని మోదీ వచ్చారంటూ భావోద్వేగానికి లోనయ్యారు. మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ.. 'తమ సామాజిక వర్గానికి ధైర్యం చెప్పిన నేత ప్రధాని మోదీ. దశాబ్దాలుగా మమ్మల్ని హీనంగా చూశారు. మాదిగలకు పెద్దన్నగా మోదీ మాకోసం వచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లా మాటలు చెప్పే పార్టీ బీజేపీ కాదు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల సామాజిక న్యాయం కేవలం ఉపన్యాసాలకు పరిమితమైంది. బీసీని సీఎం చేస్తానని చెప్పిన దమ్మున్న నేత మోదీ. అంబేద్కర్ స్ఫూర్తితో దేశానికి సామాజిక న్యాయం చేస్తున్న వ్యక్తి ప్రధాని మోదీ. పేద కుటుంబం నుంచి వచ్చిన బీసీ వ్యక్తి దేశానికి ప్రధాని అయ్యారు. ప్రపంచ దేశాలలో ప్రభావం చూపుతున్న నేతగా ఎదిగారు. తెలంగాణ గడ్డమీద సైతం బీసీ బిడ్డను సీఎం చేస్తానని మీరు చేసిన ప్రకటన మాకు ఎంతో ధైర్యాన్నిచ్చారు. సామాజిక న్యాయం అనే అజెండా లేకపోతే ప్రధాని మోదీ మా మీటింగ్‌కు వచ్చే వారు కాదు. బీసీల కంటే అట్టడుగున ఉన్న దళితుల్ని రాష్ట్రపతిని చేశారు. రెండోసారి అధికారంలోకి వచ్చాక గిరిజనుల్ని సైతం రాష్ట్రపతి చేశారు. కాంగ్రెస్ హయాంలో ఇలాంటివి జరగలేదు. కేసీఆర్ కు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేసిన వారిలో నేను ఒకడిని. కానీ కేసీఆర్ ప్రభుత్వంలో 18 మంది మంత్రులుంటే ఒక్క మాదిగ మంత్రి లేరు. 10 మంది మాదిగ ఎమ్మెల్యేలు ఉంటే ఒక్కరికి కూడా మంత్రి పదవి ఇవ్వలేదు. వెలమ సామాజికవర్గం ఒక్కశాతం కూడా లేకున్నా కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్, హరీష్ రావు ఇలా ఎంతో మంది మంత్రులయ్యారు. రెడ్లలో ఏడుగురు మంత్రులయ్యారు. కానీ మాదిగలకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదు' అని పలు కీలకాంశాలు ప్రస్తావించారు. మహాసభ వేదికపై మందకృష్ణ మాదిగ కంటతడి పెట్టారు. మందకృష్ణ మాదిగను ప్రధాని మోదీ భుజం తట్టి ఓదార్చారు. విశ్వరూప మహాసభకు వచ్చిన మోదీకి మందకృష్ణ మాదిగ ధన్యవాదాలు తెలిపారు. 'ఈ సభకు ప్రధాని మోదీ వస్తారని మేం ఊహించలేదు. ఈ సమాజం మమ్మల్ని మనుషులుగా చూడలేదు. ఈ సమాజం మమ్మల్ని పశువుల కంటే హీనంగా చూసింది.' మందకృష్ణ అన్నారు.



హైదరాబాద్, నవంబర్ 11 (మనం న్యూస్): ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా త్వరలో ఓ కమిటీ వేస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటన చేశారు. మందకృష్ణ మాదిగ నేతృత్వంలో పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన మాదిగ విశ్వరూప సభకు హాజరైన ప్రధాని మోదీ.. ఈ కీలక ప్రకటన చేశారు. వర్గీకరణ కోసం మందకృష్ణ చేస్తున్న పోరాటానికి తమ మద్దతు ఉంటుందన్నారు. 30ఏళ్లుగా మందకృష్ణ ఒకే లక్ష్యం కోసం పోరాడుతున్నారన్నారు. ఇంత కాలం మాటలు చెప్పి.. అమలు చేయని రాజకీయ పార్టీల తరఫున తాను క్షమాపణ చెబుతున్నానన్నారు. ఎస్సీ వర్గీకరణకు తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. మాదిగల వర్గీకరణ కోసం త్వరలో కమిటీ వేస్తామని హామీ ఇచ్చారు. మాదిగలకు న్యాయం జరిగేలా చూస్తానని స్పష్టం చేశారు. మాదిగలకు అన్యాయం జరిగిందని మేం భావిస్తున్నాం. మాదిగల బిడ్డ బంగారు లక్ష్మణ్ నేతృత్వంలో నేను పనిచేశా. ఓ కార్యకర్తగా బంగారు లక్ష్మణ్ నుంచి ఎంతో నేర్చుకున్నా. తెలంగాణ లో మాదిగలకు జరుగుతున్న అన్యాయం కలిచివేస్తోంది. మందకృష్ణ ఆశయాలకు అనుగుణంగా నేను మీతో కలిసి పనిచేస్తా. 30 ఏళ్లుగా పోరాటం చేస్తున్న మందకృష్ణ నిజమైన యోధుడు. ఇంతగా ఆత్మీయత చూపించిన మాదిగ సమాజానికి ధన్యవాదాలు. ఎంతో ప్రేమతో ఈ సభకు నన్ను ఆహ్వానించారని మోదీ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక అనేక ప్రభుత్వాలను చూశారు. ఆ ప్రభుత్వాలకు.. మా ప్రభుత్వానికి తేడా గమనించాలి. సామాజిక న్యాయానికి బీజేపీ కట్టుబడి ఉంది. సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్ అనేది మా విధానం. మాదిగల పోరాటానికి మా సంపూర్ణ మద్దతు. వన్ లైఫ్, వన్ మిషన్‌లా మందకృష్ణ పోరాటం చేశారు. 30 ఏళ్ల మాదిగల పోరాటానికి నా సంపూర్ణ మద్దతు. పేదరిక నిర్మూలనే మా ప్రథమ ప్రాధాన్యం. న్యాయం చేస్తామని చెప్పి అనేక పార్టీలు మిమ్మల్ని వాడుకున్నాయి. పార్టీలు చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం చేసేందుకు వచ్చా. ఇకపై మీరు ఏదీ అడగాల్సిన అవసరం లేదు. సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తున్నామని మోదీ అన్నారు. మాదిగల వర్గీకరణ కోసం త్వరలో కమిటీ వేస్తాం. మాదిగలకు న్యాయం జరిగేలా చూస్తా. ఎస్సీ వర్గీకరణ అంశానికి కట్టుబడి ఉన్నాం. మీ పోరాటంలో న్యాయం ఉందని భావిస్తున్నాం. మీ హక్కుల సాధనలో మా తరఫున సంపూర్ణ మద్దతు ఇస్తాం. వర్గీకరణకు చట్టపరంగా ఇబ్బందులు లేకుండా చేస్తామని మోదీ అన్నారు. ఇది అణగారిన వర్గాల విశ్వరూప మహాసభ అని, మందకృష్ణ మాదిగ.. తన చిన్న తమ్ముడు అని ప్రధాని మోదీ అన్నారు. ఇంతగా ఆత్మీయత చూపించిన మాదిగ సమాజానికి ధన్యవాదాలు, ఎంతో ప్రేమతో ఈ సభకు తనను ఆహ్వానించారని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పరేడ్ గ్రౌండ్స్‌లో ఎస్సీ ఉపకులాల విశ్వరూప మహాసభకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కిషన్‌రెడ్డి, ఈటల, బండి సంజయ్, లక్ష్మణ్, మందకృష్ణ మాదిగ హాజరయ్యారు. మహాసభ వేదికపై మందకృష్ణ మాదిగ కంటతడి పెట్టారు. మందకృష్ణ మాదిగను ప్రధాని మోదీ భుజం తట్టి ఓదార్చారు. విశ్వరూప మహాసభకు వచ్చిన మోదీకి మందకృష్ణ మాదిగ ధన్యవాదాలు తెలిపారు. 'ఈ సభకు ప్రధాని మోదీ వస్తారని మేం ఊహించలేదు. ఈ సమాజం మమ్మల్ని మనుషులుగా చూడలేదు. ఈ సమాజం మమ్మల్ని పశువుల కంటే హీనంగా చూసింది.' మందకృష్ణ అన్నారు. పండుగ సమయంలో మనకు కావాల్సిన వారిమధ్యలోకి ఉండటం నాకు సంతోషంగా ఉంది.. అందుకే నేను రెట్టింపు ఉత్సాహంగా ఉన్నాను.. ఇంత పెద్ద సభ ఏర్పాటు చేసిన మందకృష్ణ మాదిగకు నా శుభాకాంక్షలు అన్నారు. మా ప్రభుత్వ తొలి లక్ష్యం పేదరిక నిర్మూలన.. అణగారిన వర్గాలకు అండగా బీజేపీ ఉంటుందన్నారు మోదీ. ఎస్సీ ఉపకులాల విశ్వరూప మహాసభలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ కేసీఆర్ సర్కారుపై విమర్శలు గుప్పించారు. 'తెలంగాణ పోరాటంలో అన్ని వర్గాలు పాల్గొన్నాయి. అధికారంలో వచ్చాక బీఆర్ఎస్ అందరినీ విస్మరించింది. ఎన్నో బలిదానాల తర్వాత తెలంగాణ ఏర్పడింది. దళితుడిని సీఎం చేస్తానన్న కేసీఆర్ మాట తప్పారు. దళితుల సీఎం కుర్చీని కేసీఆర్ కబ్జా చేశారు. మాదిగ సామాజికవర్గాన్ని కూడా విస్మరించారు. తెలంగాణ అస్థిత్వాన్ని బీఆర్ఎస్ కాపాడలేకపోయింది. దళిత బంధుతో మాదిగలకు న్యాయం జరగలేదు. 3 ఎకరాల భూమి హామీని బీఆర్ఎస్ నిలబెట్టుకోలేదు. దళితబంధు పథకం వల్ల బిఆర్ఎస్ నేతలకే మేలు జరిగింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దళిత విరోధులు. ఆ రెండు పార్టీలతో దళితులు జాగ్రత్తగా ఉండాలి. కొత్త రాజ్యాంగం పేరుతో కేసీఆర్ అంబేద్కర్‌ని అవమానించారు. కాంగ్రెస్ వారు అంబేద్కర్‌ను ఎన్నికల్లో రెండుసార్లు ఓడించారు. కాంగ్రెస్ పార్లమెంట్‌లో అంబేద్కర్ చిత్రపటం కూడా పెట్టలేదు. అంబేద్కర్‌కు భారతరత్న కూడా కాంగ్రెస్ ఇవ్వలేదు. మేం వచ్చాకే అంబేద్కర్ ఫొటో పెట్టాం.. భారతరత్న ఇచ్చాం. గిరిజన మహిళను రాష్ట్రపతి చేసిన ఘనత బీజేపీదే. తెలంగాణ అస్తిత్వాన్ని కేసీఆర్ ప్రభుత్వం కాపాడలేకపోయిందని మోదీ విమర్శించారు.ఇరిగేషన్ స్కీంలను ఇరిగేషన్ స్కామ్‌లుగా మార్చారు. ఢిల్లీలో ఆప్‌తో కలిసి బీఆర్ఎస్ అవినీతికి పాల్పడింది. లిక్కర్ స్కామ్‌లో రెండు పార్టీల ప్రమేయం ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ అంటేనే అవినీతికి నిదర్శనం. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలూ కలిసే ఉన్నాయి. ఒకరిపై ఒకరు పోటీ చేస్తున్నట్లు నటిస్తున్నారు. ఆ రెండు పార్టీల టార్గెట్ బీజేపీనే.' అని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మా ప్రభుత్వ తొలి లక్ష్యం పేదరిక నిర్మూలన. బీజేపీ మాత్రమే అణగారిన వర్గాలకు అండగా నిలిచింది. కాశీ విశ్వనాథుడి దీవెనలతోనే నేను ప్రధానిగా మీ ముందు ఉన్నాను. పండుగ సమయంలో మనకు కావాల్సిన వాళ్ల మధ్య ఉంటే.. ఆనందం రెట్టింపు అవుతుందని మోదీ అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పై తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను ఎన్నికల్లో రెండు సార్లు ఓడించిందన్నారు. పార్లమెంట్ లో కనీసం అంబేద్కర్ ఫోటో కూడా పెట్టనివ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ భారత రత్న కూడా ఇవ్వలేదన్నారు. అలాగే ఇతర దళిత నేతల్ని కూడా కాంగ్రెస్ అవమానించిందని మండిపడ్డారు. దళితుడన రామ్ నాథ్ కోవింద్ ను.. గిరిజన వర్గానికి చెందిన ముర్మునుకూడా రాష్ట్రపతిగా ఓడించేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని విమర్శించారు. అవకాశవాద రాజకీయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సభకు హాజరైన వారికి మోదీ పిలుపునిచ్చారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. ఆప్ తో కలిసి ఢిల్లీలో బీఆర్ఎస్ లిక్కర్ స్కాం చేసిందన్నారు.సభకు హాజరైన ప్రధాని మోదీ.. ఎమ్మార్పీఎస్ మంద కృష్ణ మాదిగను వేదికపైనే ఆలింగనం చేసుకుని.. హత్తుకున్నారు. దీంతో సభలో ఒక్కసారిగా నినాదాలు మిన్నంటాయి. మోదీ ఆలింగనంతో.. ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు కృష్ణమాదిగ. కన్నీటి పర్యంతం అయ్యారు. ఉబికి వస్తున్న కన్నీటిని ఆపుకోలేకపోయారు. దీన్ని చూసిన ప్రధాని మోదీ.. తన సీటు పక్కనే మంద కృష్ణ మాదిగను కూర్చోబెట్టుకున్నారు. కుర్చీని దగ్గరకు తీసుకుని.. అతని భుజంపై చేయి వేశారు.. మంద కృష్ణ మాదిగను ఓదార్చారు. ఐదు నిమిషాలపాటు ఈ దృశ్యం సభలో ఆసక్తి రేపింది. ప్రధాని స్థాయి వ్యక్తి.. తనకు ఇచ్చిన గౌరవం, సభకు హాజరైన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, అభిమానుల కేరింతలతో సభ హోరెత్తింది. పరేడ్ గ్రౌండ్స్‌లో ఎస్సీ ఉపకులాల విశ్వరూప మహాసభలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఇది అణగారిన వర్గాల విశ్వరూప మహాసభ అని, మందకృష్ణ మాదిగ.. తన చిన్న తమ్ముడు అని ప్రధాని మోదీ అన్నారు. ఇంతగా ఆత్మీయత చూపించిన మాదిగ సమాజానికి ధన్యవాదాలు, ఎంతో ప్రేమతో ఈ సభకు తనను ఆహ్వానించారని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.విశ్వరూప మహాసభకు వచ్చిన మోదీకి మందకృష్ణ మాదిగ ధన్యవాదాలు తెలిపారు. 'ఈ సభకు ప్రధాని మోదీ వస్తారని మేం ఊహించలేదు. ఈ సమాజం మమ్మల్ని మనుషులుగా చూడలేదు. ఈ సమాజం మమ్మల్ని పశువుల కంటే హీనంగా చూసింది.' మందకృష్ణ అన్నారు.

## మందకృష్ణ మాదిగ.. నా చిన్న తమ్ముడు : ప్రధాని



విశ్వరూప మహాసభ వేదికపై మందకృష్ణ మాదిగ కంటతడి పెట్టుకున్నారు. ఆయనను ప్రధాని భుజం తట్టి ఓదార్చారు. ఈ సందర్భంగా ప్రధాని తెలుగులో మాట్లాడి ప్రసంగం ప్రారంభించారు. సమ్మక్క, సారమ్మను గుర్తు చేసుకున్నారు. ఇది అణగారిన వర్గాల విశ్వరూప మహాసభ అని పేర్కొన్నారు. మందకృష్ణ మాదిగ.. నా చిన్న తమ్ముడు అన్నారు. తెలంగాణ మాదిగ సమాజానికి అభినందనలు తెలిపారు. ఇంతగా ఆత్మీయత చూపించిన మాదిగ సమాజానికి ధన్యవాదాలు తెలిపారు. ఎంతో ప్రేమతో ఈ సభకు నన్ను ఆహ్వానించారని ప్రధాని తెలిపారు.

## మళ్లీ వచ్చేది మేమే

(మొదటిపేజీ తరువాయి)

మంచినీళ్లు సరఫరా చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు చెప్పారు. రానున్న రోజుల్లో హైదరాబాద్‌లో ట్రాఫిక్ తగ్గిస్తామన్నారు. జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్లో హైదరాబాద్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర వాసుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నగరంలో ట్రాఫిక్ సమస్యను రాబోయే రోజుల్లో తగ్గిస్తాం. మీరు చెప్పిన సమస్యలన్నీ డిసెంబర్ 3 తర్వాత పరిష్కరిస్తాం. డిసెంబర్ 3న మళ్ళీ మేమే వస్తాం. ఇందులో ఎలాంటి అనుమానం లేదు. హైదరాబాద్‌లో తెలంగాణ ఏర్పాటుకు ముందు ఎన్నో అనుమానాలు ఉండేవి. వాటన్నింటినీ పటాపంచలు చేశాం. రాబోయే రోజుల్లో మెట్రోను మరింత విస్తరిస్తాం. ట్రాఫిక్ తగ్గాలంటే మెట్రో సేవలు మరింత పెరగాలి. జీహెచ్‌ఎంసీకి ఒక కమిషనర్ సరిపోరు. మరో ఇద్దరు స్పెషల్ కమిషనర్లను నియమిస్తాం. వీరిలో ఒకరు పచ్చదనం, పార్కుల పరిరక్షణకు, మరొకరు చెరువుల పరిరక్షణ చూసే విధంగా చూస్తాం అని కేటీఆర్ తెలిపారు.

## చికున్ గున్యాకు తొలి వ్యాక్సిన్

(మొదటిపేజీ తరువాయి)

వారికి దీన్ని ఇచ్చేందుకు అనుమతిస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొంది. 'చికున్ గున్యా తీవ్ర వ్యాధికి, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. ముఖ్యంగా వృద్ధులకు, అప్పటికే ఆరోగ్య సమస్యలున్న వారికి ప్రాణాంతకంగా కూడా పరిణమిస్తుంది. దీనికి అడ్డుకట్ట వేయాల్సిన తక్షణావసరాన్ని ఈ వ్యాక్సిన్ తీరుస్తుందని నమ్ముతున్నాం' అని వివరించిం ది. 'ఇక్స్‌చిక్ వ్యాక్సిన్‌ను ఇప్పటికే 266 మంది రోగులపై ప్రయోగాత్మకంగా పరీక్షించగా మంచి ఫలితాలొచ్చాయి. ఉత్తర అమెరికాలో 3,500 మందికి వ్యాక్సిన్ ఇవ్వగా చక్కని గుణం కనిపించింది. 1.6 శాతం మందిలో మాత్రం తీవ్రమైన తలనొప్పి తదితర గున్యా తాలూకు లక్షణాలు కనిపించాయి. ఇద్దరిని ఆస్పత్రిలో చేర్చాల్సి వచి?చంది' అని ఎఫ్‌డీఏ సెంటర్ ఫర్ బయోలాజిక్స్ ఎవాల్యుయేషన్ అండ్ రీసెర్చ్ డైరెక్టర్ పీటర్ మార్క్స్ చెప్పారు. బయోటెక్ కంపెనీ 'వాల్నేవా ఆరస్టియా' ఈ వ్యాక్సిన్‌ను తయారు చేసింది.

## మధ్యప్రదేశ్‌లో బిజెపి ఎన్నికల మేనిఫెస్టో విడుదల

(మొదటిపేజీ తరువాయి)

లభించేలా చూస్తామని, రాష్ట్రప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకం 'లడ్లీ బహ్నా' కార్యక్రమం కింద లబ్ధిదారులందరికీ గృహ వసతి కల్పిస్తామని మేనిఫెస్టోలో ఆ పార్టీ హామీ ఇచ్చింది. పేదకుటుంబాలకు చెందిన బాలికలకు పోస్టుగ్రాడ్యుయేషన్ వరకు, పేద విద్యార్థులకు12వ తరగతి వరకు ఉచిత విద్యనందిస్తామని, లడ్లీ బహ్నా పథకం, పిఎం ఉజ్వల యోజన కింద లబ్ధిదారులకు రూ.450కే వంటగ్యాస్ సిలిండర్లు అందిస్తామని కూడా ఆ పార్టీ హామీ ఇచ్చింది. 96 పేజీలతో సంకల్ప్ పత్ పేరుతో రూపొందించిన మేనిఫెస్టోను బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు విడి శర్మ, ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్, ఇతర పార్టీ నేతలతో కలిసి విడుదల చేశారు. గోధుమలకు కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2,700, ధాన్యానికి రూ.3,100లు లభించేలా చూస్తామని కూడా బిజెపి తన మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. లడ్లీ బహ్నా కార్యక్రమం లబ్ధిదారులకు గృహవసతి, ప్రతి కుటుంబంలో కనీసం ఒకరికి ఉద్యోగం లేదా స్వయం ఉపాధి అవకాశం కల్పిస్తామని కూడా ఆ పార్టీ హామీ ఇచ్చింది. అంతేకాదు బిజెపి తిరిగి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఐఐటిల తరహాలో టెక్నాలజీ ఇన్స్టిట్యూట్లు, ఎయిమ్స్ తరహాలో వైద్య సంస్థలను ఏర్పాటు చేస్తామని కూడా బిజెపి తన మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. అలాగే రాష్ట్రంలో ఆరు కొత్త ఎక్స్‌ప్రెస్‌వేలను ఏర్పాటు చేస్తామని, గిరిజనుల సాధికారత కోసం రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ను కేటాయిస్తామని కూడా ఆ పార్టీ హామీ ఇచ్చింది. మేనిఫెస్టోను ప్రభుత్వ రోడ్‌మ్యాప్‌గా చేయడం ద్వారా దాన్ని తు.చ. తప్పకుండా అమలు చేసే ఏకైక పార్టీ బిజెపి మాత్రమేనని నడ్డా తన ప్రసంగంలో పేర్కొన్నారు. అంతేకాకుండా పార్టీ మానిటరింగ్ వ్యవస్థ ద్వారా మేనిఫెస్టో అమలుపై నిఘా ఉంచుతుందని కూడా ఆయన చెప్పారు.

## చంద్రమోహన్ కన్నుమూత..

హైదరాబాద్, నవంబర్ 11 (మనం న్యూస్): సినీనటుడు చంద్రమోహన్ మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న చంద్రమోహన్.. హైదరాబాద్‌లోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. దీంతో తెలుగు చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. ఆయన మరణం పట్ల హీరోలు చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్, నందమూరి బాలకృష్ణ, పవన్ కల్యాణ్, ఎపి సిఎం జగన్ సంతాపం వ్యక్తం చేశారు. చంద్రమోషన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. పౌరానిక చిత్రాలు, కుటుంబ కథా చిత్రాలు, తన హాస్యానటనతో తెలుగు ప్రేక్షకులను చంద్రమోహన్ ఆకట్టుకున్నారు. చంద్రమోహన్‌తో పాటు పలు చిత్రాల్లో నటించా. ఆయన మృతి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు లోటు. చంద్రమోహన్ ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నా అని అన్నారు.

చంద్రమోషన్ మృతిపైఎక్స్‌లో చిరంజీవి స్పందిస్తూ.. 'సిరిసిరిమువ్వ', 'శంకరాభరణం', 'రాధాకళ్యాణం', 'నాకూ పెళ్ళాం కావాలి' లాంటి అనేక ఆణిముత్యాల్లాంటి చిత్రాల్లో తన వైవిధ్య నటనా కౌశలం ద్వారా తెలుగు వారి మనస్సులో చెరగని ముద్ర వేసిన సీనియర్ నటులు, కథనాయకులు చంద్రమోహన్ గారు ఇక లేరని తెలవడం ఎంతో విషాదకరం. నా తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు'లో ఒక మూగవాడి పాత్రలో అత్యద్భుతమైన నటన ప్రదర్శించారాయన. ఆ సందర్భం గా ఏర్పడిన మా తొలి పరిచయం, ఆ తర్వాత మంచి స్నేహంగా, మరింత గొప్ప అనుబంధంగా మారింది. ఆయన సాన్నిహిత్యం ఇక లేకపోవటం నాకు వ్యక్తిగతంగా తీరని లోటు. ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని కోరుకుంటూ, ఆయన కుటుంబ సభ్యులకు, అభిమాను లకు నా ప్రగాఢ సంతాపం తెలుపుతున్నాను అని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఎన్నో దశాబ్దాలుగా చలనచిత్రాల్లో విభిన్నమైన పాత్రలు పోషించి, తనకంటూ ప్రత్యేక గుర్తింపుని సంపాదించుకున్న చంద్రమోహన్ గారు అకాల మరణం చెందడం చాలా బాధాకరం. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్దిస్తున్నా అని చంద్రమోషన్ మృతిపై ఎక్స్ లో ఎన్టీఆర్ సంతాపం వ్యక్తం చేశారు.

జనసేన అధ్యక్షుడు, హీరో పవన్ కళ్యాణ్, డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ చంద్ర మోహన్ నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ..చంద్రమోహన్ గారు కన్ను మూశారని తెలిసి ఆవేదన చెందాను. ఆయన్ని తెరపై చూడగానే మనకు ఎంతో పరిచయం ఉన్న వ్యక్తినో, మన బంధువునో చూస్తున్నట్లు అనిపించేది. కథానాయకుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా తనదైన నటనను చూపించారు. పదహారేళ్ళ వయసు, సిరిసిరి మువ్వ, సీతామాలక్ష్మి, రాధా కళ్యాణం లాంటి చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించారు. చంద్ర మోహన్‌తో మా కుటుంబానికి స్నేహ సంబంధాలు ఉన్నాయి. తెలుగు ప్రేక్షకులలో అన్ని తరాలవారికి చంద్రమోహన్ చేరువయ్యారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా అని చెప్పారు.

ఎపి సిఎం జగన్ కూడా చంద్రమోహన్ పై తీవ్రం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చంద్రమోహన్ గారు అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్ను మూయడం బాధాకరం. తొలి సినిమాకే నంది అవార్డును గెలుచుకున్న ఆయన.. తెలుగు, తమిళ భాషల్లో వందలాది సినిమాల్లో నటించి తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. చంద్రమోహన్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అని అన్నారు.

కాగా, 1943 మే 23న కృష్ణా జిల్లా పమిడిముక్కలలో జన్మించిన చంద్రమోహన్ అసలు పేరు మల్లంపల్లి చంద్రశేఖర్ రావు. 1966లో రంగుల రాట్నం సినిమాతో సినీ అరంగేట్రం చేశారు. ఆయన తన సినీ ప్రయాణంలో మొత్తం 932 సినిమాలు చేశారు. పదహారేళ్ల వయసు, సిరిసిరి మువ్వ సినిమాలకు ఉత్తమ నటుడిగా ఫిలింఫేర్ అవార్లులు అందుకున్నారు. 1987లో చందమామ రావే అనే సినిమాకు ఉత్తమ కమెడీయన్‌గా చంద్రమోషన్ నంది అవార్డు అందుకున్నారు. తన సినీ కెరీర్‌లో రెండు ఫిలింఫేర్, 6 నంది అవార్డులను అందుకున్నారు. సోమవారం హైదరాబాద్ లో చంద్రమోహన్ అంత్యక్రియలు జరగనున్నాయి.

## చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి

(మొదటిపేజీ తరువాయి)

ఆవిష్కృతమవుతుందన్నారు. మనం పయినించే ప్రగతి పథంలో అడుగడుగనా అడ్డుపడే నరకాసురుల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల సంక్షేమాన్ని కోరి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పటాకులు కాలుస్తూ దీపావళి పండుగను ఉత్సాహంగా జరుపు కోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. లక్ష్మీదేవి కృపాకటాక్షాలు తెలంగాణ ప్రజలపై ఉండాలనీ, ప్రతి ఇల్లు సకల శుభాలు, సిరి సంపదలతో విరాజిల్లాలని సిఎం కెసిఆర్ ఆకాంక్షించారు.

## సూరత్‌లో ప్రయాణికుల తొక్కిసలాట..

(మొదటిపేజీ తరువాయి)

నేపథ్యంలో కొన్నిచోట్ల తొక్కిసలాటలు కూడా చోటుచేసుకుంటున్నాయి. గుజరాత్లోని సూరత్ రైల్వే స్టేషన్కు సొంతూళ్లకు వెళ్లేందుకు భారీగా ప్రయాణికులు తరలివచ్చారు. వీరంతా రైళ్లు రాగానే ఒక్కసారిగా రైలులోకి ఎక్కేందుకు ప్రయత్నిస్తున్నారు. దీంతో టిక్కెట్లు ఉన్న వారు కూడా రైలు ఎక్కలేని పరిస్థితి నెలకొంది. ఈ సమయంలో తోపులాట జరిగి, పలువురు ప్రయాణికులు ఊపిరాడక అస్వస్థతకు గురయ్యారు. కొందరు అపస్మారక స్థితికి చేరుకున్నారు. దీనిని గమనించిన రైల్వే పోలీసులు బాధిత ప్రయాణికులకు సీపీఆర్ ఇచ్చి వారిని కాపాడారు. ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్గఢ్ రాష్ట్రాలకు చెందిన లక్షలాది మంది ఉపాధి రీత్యా సూరత్లో ఉంటున్నారు. వీరంతా దీపావళి పండుగకు తమ ఊళ్లకు వెళ్లాలని రైల్వే స్టేషన్‌కు తరలివస్తున్నారు. ఫలితంగా రైల్వే స్టేషన్లో రద్దీ నెలకొంటోంది.

# దేశిని చిన మల్లయ్య జీవితం నేటి సమాజానికి ఆదర్శం

- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్



చిగురుమామిడి, నవంబర్ 11, (మనం న్యూస్): మాజీ శాసనసభ్యులు దివంగత దేశిని చిన మల్లయ్య జీవితం నేటి సమాజానికి ఆదర్శమని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ యోధుడు దేశిని చిన మల్లయ్య వర్ధంతి కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశిని విగ్రహానికి పూలమాలలు వేసిన సతీష్‌కుమార్ ఘనంగా నివాళులు అర్పించారు. అనతరం ఆయన మాట్లాడుతూ బలహీన, బడుగు వర్గాల అభ్యున్నతి కోసం, తాడిత పీడిత ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటు పడిన గొప్ప వ్యక్తి దేశిని చిన్న మల్లయ్య అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం కోసం పరితపించి, స్వరాష్ట్ర సాధనలో ఆయన విశేషంగా కృషి చేశారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య, జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సాంబారి కొమురయ్య, సర్పంచులు బెజ్జంకి లక్ష్మణ్, భూమిరెడ్డి, బిఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు రామోజీ కృష్ణమాచారి, వెనుకల తిరుపతి, ఆకవరం శివప్రసాద్, కత్తుల రమేష్, ముక్కెర సదానందం చట్ల సమ్మయ్య, దేశం మల్లయ్య కుటుంబ సభ్యులు బొమ్మని పెల్లి గ్రామ ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో లగిశెట్టి శ్రీనివాస్ విస్తృత ప్రచారం



సిరిసిల్ల, నవంబర్ 11, (మనం న్యూస్): సిరిసిల అసెంబ్లీ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి లగిశెట్టి శ్రీనివాస్ ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లోని ప్రజలను కలుస్తూ, తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. శనివారం పట్టణంలోని గణేష్ నగర్‌తో పాటు వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించిన ఆయనతనకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. తనను గెలిపిస్తే స్థానికంగా అందరికీ అందుబాటులో ఉంటానని, ఎప్పుడూ ఎ అవసరం వున్న ఆదుకుంటానని పేర్కొన్నారు. పద్మ శాలి ఆత్మ గౌరవ నినాదంతో ప్రచారాన్ని కొనసాగిస్తూ స్థానికంగా ఉండే తనకు అవకాశం ఇవ్వాలని తెలిపారు. పదేళ్ల పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని వ్యాఖ్యానించారు. తనను గెలిపిస్తే ప్రజలందరి గొంతుకనై సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుంటుక మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన కల్లుపల్లి యువకులు



హుజురాబాద్ టౌన్, నవంబర్ 11, (మనం న్యూస్): వీణవంక మండల కల్లుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మధుకర్‌తో పాటుగా దాదాపు వంద మంది యువకులు శనివారం హుజురాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సింగపూర్‌లోని ప్రణవ్ నివాసంలో జరిగిన కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి ప్రణవ్ కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. మాజీ సర్పంచ్ మధుకర్‌తో పాటుగా గ్రామానికి చెందిన దుర్గం బిక్షపతి, మునిగాల రాజు, బండారి రమేష్, రాపర్తి రవి, నంది పాట సమ్మయ్య, నేతకాని సంఘం మండల ఉపాధ్యక్షులు బండారి రవి, పానుగంటి పరుశురాములు, పల్లె బుచ్చయ్య, కారుపాకల రాజయ్య, బండారి లక్ష్మయ్య, సజ్జనపు శ్రీనివాస్, దండవేణి పరుశురాములు పాటు సుమారు వందమంది పైగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితో పాటుగా ఇల్లందకుంట మండలం శ్రీరాముల పల్లె గ్రామానికి చెందిన సుమారు 50 మంది పైగా యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## సాయుధ బలగాల కవాతు



వేములవాడ, నవంబర్ 11, (మనం న్యూస్): వేములవాడ రూరల్ మండలంలోని లింగంపల్లి, బొల్లారం, హన్మాజిపేట్, మల్లారం, మర్రిపల్లి, నాగయ్యపల్లి గ్రామాలలో శనివారం వేములవాడ రూరల్ ఎస్సై మారుతి ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని అన్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ ఎఎస్సై లక్ పతి, పోలీస్ సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజన్న సన్నిధిలో ఎన్నికల పరిశీలకులు జగదీష్ సోన్కర్



వేములవాడ, నవంబర్ 11, (మనం న్యూస్): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎన్నికల పరిశీలకులు డాక్టర్ జగదీష్ సోన్కర్, అడిషనల్ కలెక్టర్ ఖీమ్యా నాయక్‌లు శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చక స్వాములు స్వస్తితో ఘన స్వాగతం పలికారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వారిని ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. వీరి వెంట ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఆలయ పర్యవేక్షణకు తిరుపతిరావు, ఇన్స్‌పెక్టర్ అశోక్, పోసాని రాజు, వేములవాడ ఆర్డిఓపి. మధుసూదన్, తహసీల్దార్ మహేష్‌లు పాల్గొన్నారు.

# ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- రూరల్ ఎసిపి కరుణాకర్‌రావు
- తిమ్మాపూర్‌లో పోలీసుల కవాతు



తిమ్మాపూర్, నవంబర్ 11, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కరీంనగర్ రూరల్ ఎసిపి కరుణాకర్‌రావు పిలుపునిచ్చారు. శనివారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో రాజీవ్ రహదారి నుండి బొడ్రాయి వరకు సాయుధబలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఓటు అనే ఆయుధాన్ని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా అన్ని గ్రామాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. రాజకీయ నాయకులు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ఎలాంటి గొడవలకు తావు లేకుండా ప్రతి ఒక్కరు తమ గ్రామానికి ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్ గ్రామంగా గుర్తింపు తీసుకువచ్చేలా కృషి చేయాలని తెలిపారు. గ్రామాల్లో డబ్బు, మద్యం, వస్తువులు పంపిణీ చేసిన, నిలువ చేసిన తమకు గానీ, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులకు గానీ ఫిర్యాదు చేయాలని సూచించారు. గతం లాగే ఈసారి కూడా కేసులు లేని మండలంగా తిమ్మాపూర్ నిలిచేందుకు ప్రతి వ్యక్తి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సంజయ్ కుమార్, ఇన్స్‌పెక్టర్లు వితిన్ సింగ్, అభయ్ సింగ్, తిమ్మాపూర్ సిఐ ఇంద్రసేనారెడ్డి, మానకొండూర్ సిఐ రాజ్ కుమార్, రూరల్ సిఐ ప్రదీప్ కుమార్, చొప్పదండి సిఐ రవీందర్, ఎల్ఎండి ఎస్ఐ ప్రమోద్ రెడ్డి, రూరల్ డివిజన్ కు చెందిన ఎస్సైలు నరసింహారావు, రాజేష్, చంద్రశేఖర్, శ్రీకాంత్, తిరుపతి, అభిలాశ్, ఉపేంద్రచారి, పోలీసు సిబ్బంది, సాయుధ బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు



కరీంనగర్, నవంబర్ 11, (మనం న్యూస్): స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో శనివారం ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల డైరెక్టర్ ప్రసూన జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకల్లో విద్యార్థిని విద్యార్థులు దీపావళి పండుగ ప్రాముఖ్యతను పాటల రూపంలో, కథల రూపంలో కళ్ళకు కట్టిన విధంగా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆహుతులను అలరించాయి. పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ చెడుపైన మంచి సాధించిన విజయానికి ప్రతీకగ దీపావళి పండుగను ఆనందంగా నిర్వహించుకుంటామని తెలిపారు. ఈ సంతోషకర సమయంలో తల్లి దండ్రులు చెప్పిన సూచనలకు తగ్గట్టుగా దీపాలు వెలిగించేటప్పుడు, టపాసులు పేల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డా ఇనుగంటి ప్రసాదరావు తల్లిదండ్రులకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, కరీంనగర్ పట్టణ ప్రజలందరికీ ముందస్తు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, వినోదరావు, వియుఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహత, ప్రోగ్రామ్ హెడ్ గోపీకృష్ణ, సమన్వయ కర్తలు రబీంద్ర పాత్రో, హరిప్రియ, సరిత, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బిజెపిని ఓడించడమే నా లక్ష్యం

- బిజేపి నేతలను హెచ్చరించిన తుల ఉమా




రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్, 11, (మనం న్యూస్): తనకు వచ్చిన వేములవాడ బిజెపి టికెట్ ను చివరి నిమిషంలో రాబందులాగా వచ్చి తీసుకెళ్లిన చెన్నమనేని వికాస్ రావును ఈ ఎన్నికల్లో ఓడించడమే తన ప్రధాన లక్ష్యమని మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమా అన్నారు.ఎన్నికల్లో మద్దతు కోసం బిజెపి నేతలు తనకు ఫోన్లు చేస్తే చెప్పుతో కొడతానని హెచ్చరించారు. తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలను ఎవరు నమ్మవద్దని నియోజకవర్గం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నో ఆశయాలతో బిజెపి పార్టీలో చేరానని, పార్టీకి తాను చేసిన సేవలను అధిష్టానం గుర్తించి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించిందన్నారు. ఒక బీసీ మహిళ రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక తనకు బీ ఫామ్ రాకుండా జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు కుట్రలు చేశారని అవేదన వ్యక్తం చేశారు. తనకు తీరని అన్యాయం చేసి ఎన్నికల్లో మద్దతు ఇస్తుందని బిజెపి నేతలు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. వాళ్లకు తనతో మాట్లాడే ధైర్యం లేదని, అలాంటి వాళ్ళను దగ్గరికి కూడా రానివ్వనని తెలిపారు.ఒకవేళ సిగ్గులేకుండా వస్తె తన చెప్పు తీసి కొడతానని కన్నీటి పర్యంతమయ్యారు. ఒక బీసీ మహిళను నమ్మించి మోసం చేయడానికి కనీసం మానవతా విలువలు కూడా లేవన్నారు.తనను ఆషామాషీగా తీసుకోవద్దని,ఈ ఎన్నికల్లో తన సత్తా ఏమిటో చూపిస్తానన్నారు.రాష్ట్ర నాయకత్వం కూడా ఎవడో చెప్పిన గాలి మాటలు విని తనను అన్యాయం చేశారని పేర్కొన్నారు. తనను రాజకీయంగా బొంద పెట్టాలని చూసిన దొరకు ఓట్ల రూపంలో గట్టిగా బుద్ధి చెపుతామన్నారు. ఒక బిసి మహిళ కు జరిగిన అన్యాయాన్ని నియోజకవర్గం ప్రజలందరూ గమనిస్తున్నారని, ఎన్నికల ప్రచారం కోసం బిజెపి నాయకులు తమ వద్దకు వస్తె దొరలను తన్ని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇన్ని రోజులు తనకోసం కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. త్వరలో తన రాజకీయ భవిష్యత్ ప్రణాళికపై ప్రజల సూచనల మేరకే సరైన నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. కాగా, ఏఐసీసీ సెక్రటరీ విష్ణునాథ్ గురువారం తుల ఉమా ఇంటికి వెళ్ళి సంఘీభవం తెలిపారు.బిజెపిలో తనకు జరిగిన అన్యాయంపై విచారణ వ్యక్తం చేశారు. తుల ఉమాను కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. పార్టీలో తనను సముచిత స్థానంకల్పిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని, వేములవాడలోపార్టీ గెలుపు కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన తుల ఉమా మరో రెండు, మూడు తన రాజకీయ భవిష్యత్ పై నిర్ణయాన్ని ప్రకటిస్తానని తెలిపారు.

# రామగుండంలో ఈఎస్ఐ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తా

- హామీలు ఇచ్చి ముఖం చాటేసిన గద్దెనెక్కిన నాయకులు
- రామగుండం బీజేపీ అభ్యర్థి కందుల సంధ్యారాణి




గోదావరిఖని, నవంబర్ 11, (మనం న్యూస్): రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కార్మికులకు ఈఎస్ఐ ఆస్పత్రి అందని ద్రాక్షగా మారిందని, ఆస్పత్రుల్లో వైద్యులు సరిగ్గా లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని రామగుండం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల సంధ్యారాణి అన్నారు. ఈ మేరకు గోదావరిఖని రమేష్ నగర్ లో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా కాలనీ వాసులను కలిసి బిజెపికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సంధ్యారాణి కోరారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ'సింగరేణి, ఎన్టీపీసీ ఆర్ఎఫ్సిఎల్ వంటి బడా పరిశ్రమల్లో పనిచేసే వేలాది మంది కాంట్రాక్టు కార్మికులకు వైద్యం అందించే ఈఎస్ఐ ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది లేక ప్రజలు అనేక రకాలుగా నష్టపోతున్నారని అన్నారు. చాలీచాలని వేతనాలతో బ్రతుకు బండిలాగే కార్మికులు చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని, దీంతో కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేసే పరిస్థితులు నెలకొంటున్నాయని పేర్కొన్నారు. పర్మినెంట్ కార్మికులకు ఆయా సంస్థలు వైద్య సేవలు అందిస్తున్నాయని, కాంట్రాక్టు కార్మికుల ఆరోగ్యాన్ని గాలికి వదిలేస్తున్నారని, కార్మికులు గుర్రుగా ఉన్నారని తెలిపారు. ప్రజా ఆశీర్వాద యాత్రకు వెళ్లిన సంఘరానికి మహిళలు డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఆరెపల్లి



మానకొండూరు, నవంబర్ 11, ( మనంన్యూస్) : మండల కేంద్రంలోఇటీవల అనారోగ్యంతో మతి చెందిన నెల్లి మల్లయ్య, వారి కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం మార్నింగ్ వాకర్స్ మరియు గ్రామంలోని ముఖ్యులను కలిసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బొగ్గుల రమేష్, మియాపురం లక్ష్మాచారి సోన్నకుల శ్రీనివాస్ భాషాబోయిన ప్రదీప్ యాదవ్, కొండ్ర వరప్రసాద్, కోండ్ర సురేష్, నందగిరి బలరాం, ఆరేపల్లి సునంద్, మోదుంపల్లి బాబు, తాండ్ర మల్లికార్జున్, వికాస్, హరీష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపించాలి



ఎల్లారెడ్డిపేట నవంబర్ 11, (మనం న్యూస్) : కేటీఆర్ ను లక్ష మెజార్టీతో గెలిపించాలని సింగిల్ విండో చైర్మన్ గుండారప కృష్ణారెడ్డి అన్నారు. మండలంలో బీఆర్ ఎస్ ప్రచారం జోరుగా సాగుతోంది. ఒక్కో రోజూ ఒక్కో ఊరు అంటూ అన్ని ఊర్లను ప్రచారంతో హోరెత్తిస్తున్నారు బీఆర్ ఎస్ మండల నాయకులు. ఇందులో భాగంగా గుండారపు కృష్ణారెడ్డి తన అనుచరులతో కలిసి ప్రతిరోజు మండల కేంద్రంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం కూడా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కు ఓటేస్తే కరెంటు తిప్పలు తప్పవని అదే బిజెపికి ఓటేస్తే ఢిల్లీకి గులాం గిరి చేయాల్సిందే అంటూ తెలిపారు. కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ ను గెలిపిస్తాయని కృష్ణారెడ్డి ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## రసమయి విజయం సాధించాలి


- తిరుమలకు కాలినడకన వెళ్లిన నాయకులు



తిమ్మాపూర్, నవంబర్ 11, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో మానకొండూరు నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ అఖండ విజయం సాధించా లని కోరుకుంటూ శనివారం తిరుపతి నుండి తిరుమల కొండకు కాలినడకన వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు పారునంది జలపతి, తూర్పాటి అజయ్, ఇనుకొండ సంపత్, కిన్నెరా అంజి, తదితరులు శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలతో పాటు కానుకలు సమర్పించి, స్వామి వారి ఆశీస్సులతో రసమయి ఎమ్మెల్యేగా 3వ సారి (హ్యాట్రిక్) అఖండ విజయం సాధించాలని వేడుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పారునంది జలపతి, తూర్పా టి అజయ్, ఇనుకొండ సంపత్, కిన్నెరా అంజి, తదితరులు పాల్గొన్నారు.

# మార్పు రావాలంటే కాంగ్రెస్ రావాలి

- అధికారంలోకి రాగానే ధరణి రద్దు చేస్తాం
- రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీస్తున్నాయి
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్



వీణవంక, నవంబర్ 11, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో మార్పు రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీస్తున్నాయని మళ్లీ కాంగ్రెస్‌కు పునర్వైభవం వస్తుందని, అధికారంలోకి రాగానే ధరణి రద్దు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం మండల కేంద్రముతో పాటు రామకృష్ణాపూర్, పోతిరెడ్డిపల్లి, కొండపాక, హిమ్మత్‌నగర్, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రణవ్‌కు డప్పుచప్పుళ్ల మధ్య మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచార సభలో ప్రణవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 2014,2018 ఎన్నికల్లో ఇల్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే ఏ ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూము ఇల్లు నిర్మించి ఇవ్వలేదని, కేజీ టూ పిజీ విద్య, ఇంటికో ఉద్యోగం అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. గ్రూప్-1 గ్రూప్-2 ఉద్యోగ నోటిఫికేషన్ జారీ చేస్తామంటే యువత తల్లిదండ్రులు లక్షలు లక్షలు వేలకు వేలు పోసి మా పిల్లలకు ఉద్యోగం వస్తుంది బాగుపడుతామని డబ్బులు లేకపోయిన అప్పులు చేసి నగనట్ర కుదవ పెట్టి డబ్బులు తెచ్చి కోచింగ్ సెంటర్లకు పంపిస్తే ఇదిగో నోటిఫికేషన్ అదిగో నోటిఫికేషన్ అని జారీచేసి పరీక్ష పేపర్లు లీక్ చేయడం దీంతో నిరుద్యోగ యువత వారి తల్లిదండ్రులు కాదా నష్టపోయింది దీనికి ఎవరు బాధ్యులు ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. రైతులకు సాగు నీరు అందిస్తామని ప్రగల్భాలు పలికిన బిఆర్ఎస్ ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే నాణ్యతలోపంతో ఎప్పుడు ఏమవుతుందో తెలియని పరిస్థితి ఉందని అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగభృతి ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని పూర్తిగా మరిచిపోయి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్ర భగవాన్‌రెడ్డి, తుమ్మేటి సమ్మిరెడ్డి, పత్తిక్రిష్ణారెడ్డి, మొలుగూరి సదయ్య, వీణవంక మండల అధ్యక్షులు చింతల శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఎండి. సాహెబ్‌హుస్సేన్, నాయకులు చదువు జైపాల్‌రెడ్డి, జున్నూతుల మధుకర్‌రెడ్డి, పైడి కుమార్, హరీష్‌రెడ్డి, ఎండి. రజాక్, సమ్మయ్య, గడ్డం రంజిత్‌గౌడ్, గట్టయ్య, రాజయ్య, ఎంపీటీసీ జీడి దేవేందర్, పార్టీ కార్యకర్తలు, పార్టీ అభిమానులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో వినూత్న ప్రచారం



మెట్ పల్లి టౌన్, నవంబర్ 11, (మనం న్యూస్): కోరుట్ల నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా టీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ కి మద్దతుగా మెట్ పల్లి బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో శనివారం వెల్లుల్ల రోడ్డు రహదారిలో గల వ్యాపారస్తుల వద్ద వినుత్నంగా ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి సాధించిన కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తనయుడు సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలనిఈసందర్భంగా వ్యాపారస్తులను బిఆర్ఎస్ నాయకులు అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో ఖుతుబోద్దీన్ పాష. బర్లా అర్జున్, నల్ల మహేష్, తాళ్ల పెల్లి సుమన్, జట్టి మారుతి, బర్ల రాజు, బర్ల ప్రశాంత్, లింగంపల్లి ప్రణీత్, తదితరులు పాల్గొన్నారు.

## కంపెనీ స్థాయి సాంస్కృతిక పోటీలలో సత్తా చాటిన ఆర్జీ-3, భూపాలపల్లి కళాకారులు



రామగిరి, నవంబర్ 11, (మనం న్యూస్) : నవంబర్ 9 మరియు 10 తేదీలలో బెల్లంపల్లి ఏరియా గోలేటి టౌన్ షిప్ లో నిర్వహించిన కంపనిస్థాయి పోటీలలో ఆర్జీ-3,భూపాలపల్లి కళాకారులు సత్తా చాటి ఆరు విభాగాలలో బహుమతులు కైవసం చేసుకున్నారు. ఆర్జీ.ఒసీ -2 లో ఆపరేటర్ గా విధులు నిర్వహించే కె. రవికుమార్ హాస్యబినయవిభాగంలో ప్రథమ స్థానం పొంది కొలిండియా పోటీలకు ఎన్నికయ్యారు. అలాగే కీర్తన, గీత్, కర్ణాటక సంగీత్, కూచిపూడి, ఫోక్ డాన్స్ విభాగాలలో బహుమతులు సాధించి సత్తా చాటారు. వీరు బహుమతులు సాధించడం పట్ల జట్టు కెప్టెన్ చంద్రపాల్, సమన్వయకర్త బి.వి.ఆర్, తోటి కళాకారులు ఆనందం వ్యక్తం చేసి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చివరగా నిర్వాహకులు గత 30 సంవత్సరాలుగా కళా కారుడిగా సింగరేణికి సేవాలందించి మరి కొద్ది రోజుల్లో ఉద్యోగ విరమణ చేస్తున్న ఆర్జీ-3 ఏరియా సాంస్కృతిక సారథి చంద్రపాల్ ను బెల్లంపల్లి జిఎం రవిప్రసాద్ చేతిలమీదుగాఘనంగాసన్మానించడం విశేషం.

## ఓటు ప్రాముఖ్యత, ఓటు హక్కుపై అవగాహన సదస్సు



జ్యోతి నగర్, నవంబర్ 11, (మనం న్యూస్): రామగుండం నియోజకవర్గ పరిధిలో శనివారం ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం స్వీప్ నోడల్ అధికారి స్వరూపరాణి పాల్గొన్నారు. రామగుండం నియోజకవర్గం పరిధిలో చైతన్య రథంతో కళాజాత బృందం కళాకారులచే గోదావరిఖనిలోని ఎల్.బి.నగర్, రమేష్ నగర్, కాకతీయనగర్, లెనిన్ నగర్, విద్యానగర్, ఇందిరానగర్, సంజీవ్ నగర్, ద్వారకానగర్, ఎన్.టి.ఆర్. నగర్ ప్రాంతాల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఓటు ప్రాధాన్యత గురించి కళాకారులు గేయ, ఆట, పాటలతో ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీవోలు, జూనియర్ అసిస్టెంట్లు, మునిసిపల్ సిబ్బంది, ఐ.సి.డి.ఎస్. సిబ్బంది, ఆర్.పి.లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు గెలిస్తే పార్టీ మారమని గ్యారంటీ ఇస్తారా?

- బీజేపీని గెలిపిస్తే అర్హులందరికీ ఇండ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు ఇప్పిస్తా - అన్నపూర్ణమ్మ



భీంగల్, నవంబర్ 11, (మనం న్యూస్): బాల్కొండ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరేయడమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే, బాల్కొండ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ భీంగల్ మండలం జాగీర్యాల్ మరియు కుప్కాల్ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ మాట్లాడుతూముప్కాల్ గ్రామంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి అనుచరులు బిజెపి పార్టీకి చెందిన యువకులను బెదిరింపులకు గురిచేసారన్నారు. వారెన్ని బెదిరింపులకు గురిచేసిన బిజెపి యువకులు బయపడలేదన్నారు. రాష్ట్రంలో డబల్ ఇంజిన్ సర్కార్ వస్తే ప్రతీ వ్యక్తికి న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలిస్తే పార్టీ మారమని గ్యారంటీ ఇస్తారా అని విమర్శించారు. బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాలను రూపుమాపాలంటే బాల్కొండలో తప్పకుండా బిజెపిని గెలిపించాలని కోరారు. అనంతరం ముప్కాల్ మండలం నల్లూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అక్కవత్రి గంగారాం మరియు బీసీ నాయకులు కిషన్ బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్నగారి మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, మండల అధ్యక్షులు ములిగే మహిపాల్, అధికార ప్రతినిధి ర్యాడ రవీందర్, పిల్లోల గంగస్వామి, సంజీవ్, రాజు, అరుణ్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆశీర్వదించండి.. దేశిని మల్లయ్య ఆశయాలు కొనసాగిస్తా



- అజాత శత్రువు దేశినిని కెసిఆర్ అవమానించారు
- హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్



చిగురుమామిడి, నవంబర్ 11, (మనం న్యూస్): ఈ ఎన్నికల్లో ఆశీర్వదించండి.. దేశిని మల్లయ్య ఆశయాలు కొనసాగిస్తానని హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్యే దేశిని చినమల్లయ్య వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఆయన స్వగ్రామమైన చిగురుమామిడి మండలం బొమ్మనపలిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ దేశిని చినమల్లయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామసర్పంచ్ స్థాయి నుంచి, హుస్నాబాద్ సమితి ఉపాధ్యక్షుడిగా, నాలుగు సార్లు శాసన సభ్యులుగా ప్రాతినిథ్యం వహించి అజాతశత్రువుగా పేరుపొందారని, ఎక్కడా అహంకారాన్ని, గర్వాన్ని ప్రదర్శించలేదని, నిరాడంబరమైన జీవనం గడిపారని, ప్రజలతో మమేకమై పనిచేశారని పొన్నం గుర్తుచేశారు. నైజాంకు వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని చేసిన ఆయన టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావంలో ఉన్న అతి కొద్ది మంది నాయకులల్లో ఒకరైన దేశిని చిన్నమల్లయ్య హైదరాబాద్ లో దివగంతులు అయితే సీఎం కేసీఆర్ కానీ మంత్రులకు కానీ వారి పార్థివ దేహాన్ని సందర్శించకపోవడం బాధాకరం అని పొన్నం ఆవేదన వ్యక్తంచేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వీరి స్థాయి నాయకులకు అధికార లాంఛనాలతో కార్యక్రమాలు నిర్వహించింది కానీ దేశిని చినమల్లయ్యను విస్మరించి ఆయనను అవమానపరిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్, డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, సిద్దిపేట జిల్లా ప్రధానకార్యదర్శి చిత్తారి రవీందర్, మండల పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు మాచమల్ల రమణయ్య, నాయకులు తాడ సాయిరెడ్డి, యాంసాని కనుకవ్వ, మాచమల్ల కిషోర్, గొల్లేని ప్రశాంత్, మిట్టపల్లి ఆదర్శ్, కానుగంటి సత్యానారాయణ రెడ్డి, గంప తిరుపతి, కత్తుల దేవేందర్, యం.డి షాబొద్దీన్, పూదరి వేణుగోపాల్, ఠాకూర్ నరేందర్ సింగ్, మామిడి సంపత్, చట్ల సమ్మయ్య, తాళ్ళపెల్లి చంద్రయ్య, బండారి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ సర్పంచ్ బొల్లం మురళి



మానకొండూరు, నవంబర్ 11, (మనం న్యూస్): మానకొండూరు మండలం నిజాయితీ గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్ బోళ్ల మురళి సుమారు 50 మంది అనుచరులతో కలిసి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుస్తామని మానకొండూరు గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగురుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, సాయిరి దేవన్న, కొమురయ్య, గడ్డి సంపత్, గసిగంటి సంపత్, మర్రి ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ - 3 హౌస్ కీపింగ్ కాంట్రాక్ట్ కార్మికుల పని భారం తగ్గించాలి



రామగిరి, నవంబర్ 11, (మనం న్యూస్): ఆర్జీ - 3 హౌస్ కీపింగ్ కాంట్రాక్ట్ కార్మికుల పని భారం తగ్గించాలని సీనియర్ పర్సనల్ అధికారి ఎం. రవీందర్ రెడ్డి గారికి వినతి పత్రం అందజేసిన సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న. గత 15 సంవత్సరాలుగా హౌస్ కీపింగ్‌లో ఎస్టిమేట్ మార్చకుండా టెండర్లు పిలవడం, ఈ నేపథ్యంలోనే ఆఫీసుల సంఖ్య పెంచుకుంటూ పోవడం వల్ల కాంట్రాక్ట్ కార్మికులకు పని పెరుగుతున్నది తప్ప కార్మికుల సంఖ్య పెంచకపోవడం వల్ల పనిభారం పడి కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని. ఈ సందర్భంగా సింగరేణి యాజమాన్యానికి గుర్తు చేయడం జరిగిందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్ ఓదెమ్మ, ఆర్ రాధ, కె కనకలక్ష్మి, సరోజన, ఎం విజయ శాంతా తదితరులు పాల్గొన్నారు.

## ఏకశిలలో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు




హుజురాబాద్ టౌన్, నవంబర్ 11, (మనంన్యూస్) : తుమ్మలపల్లి శివారులోని ఏకశిల పాఠశాలలో ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించామని పాఠశాల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి తెలిపారు .దీపావళి యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, విద్యార్థులంతా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఎకో ఫ్రెండ్లీ దీపావళిని జరుపుకోవాలని, పర్యావరణానికి నష్టాన్ని కలిగించే బాణా సంచాలను కాల్చవద్దని, సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క విద్యార్థి పైన ఉందని గుర్తు చేశారు. ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు విరజిమ్మేల మనస్ఫూర్తిగా కోరుకుంటానని దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తయారుచేసినటువంటి ఎకో ఫ్రెండ్లీ దీపావళి ఆకృతి అందరినీ అబ్బురపరిచింది. ప్రీ ప్రైమరీకి సంబంధించిన చిన్నారి చిన్న పిల్లలు ఆటపాటలతో పర్యావరణ రహిత టపాసులతో ముందస్తు దీపావళి పండుగను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిహెచ్ దినేష్ రెడ్డి ప్రిన్సిపాల్ బి లక్ష్మణ్, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్మయి, స్టాఫ్ ఇంచార్జ్ దూడల నరేష్, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయు. ని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటు ప్రాముఖ్యత, ఓటు హక్కుపై అవగాహన సదస్సు

జ్యోతి నగర్, నవంబర్ 11, (మనం న్యూస్): రామగుండం నియోజకవర్గ పరిధిలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), రామగుండం నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్(ఆర్.ఓ) అరుణశ్రీ ఆదేశాల మేరకు స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం స్వీప్ నోడల్ అధికారి స్వరూపరాణి పాల్గొన్నారు. రామగుండం నియోజకవర్గం పరిధిలో చైతన్య రథంతో కళా జాత బృందం కళాకారులచే గోదావరిఖనిలోని ఎల్.బి.నగర్, రమేష్ నగర్, కాకతీయనగర్, లెనిన్ నగర్, విద్యానగర్, ఇందిరానగర్, సంజీవ్ నగర్, ద్వారకానగర్, ఎన్.టి.ఆర్. నగర్ ప్రాంతాల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఓటు ప్రాధాన్యత గురించి కళాకారులు గేయ, ఆట, పాటలతో ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీవోలు, జూనియర్ అసిస్టెంట్లు, మునిసిపల్ సిబ్బంది, ఐ.సి.డి.ఎస్. సిబ్బంది, ఆర్.పి.లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీసిబ్బంది,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్యం తరలిస్తున్న ద్విచక్ర వాహనం సీజ్

- తిమ్మాపూర్ ఎక్సైజ్ సిఐ కె. ఇంద్రప్రసాద్



తిమ్మాపూర్, నవంబర్ 11, (మనం న్యూస్): అక్రమంగా మద్యం తరలిస్తే ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తప్పవని తిమ్మాపూర్ సర్కిల్ ఎక్సైజ్ సిఐ జె. ఇంద్రప్రసాద్ హెచ్చరించారు. శుక్రవారం గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామ శివారులో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా మద్ది శివకుమార్ అనే వ్యక్తి అక్రమంగా మద్యం తరలిస్తున్నట్లు గుర్తించి, అతని వద్ద నుండి 26 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకుని, ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, ఎవరైనా అక్రమ మద్యం అమ్మినా, నిలువ చేసినా వారిపై కఠిన చర్యలు తప్పవని సిఐ జె. ఇంద్రప్రసాద్ హెచ్చరించారు. ఈ దాడులలో ఎస్ఐలు శ్రీకాంత్, సరిత, హెడ్ కానిస్టేబుల్ రాజేశం, సిబ్బంది నరేష్, కొండల్ రెడ్డి, సురేష్, రజిత,తదితరులు పాల్గొన్నారు.

## కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌నే గెలిపించాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగళి రమేష్



లక్షెట్టిపేట్, నవంబర్ 11, (మనం న్యూస్): కొక్కిరాల ప్రేమ్ సాగర్ నేగెలిపించాలి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పింగళి రమేష్ అన్నారు. శనివారం మండలంలోని పాత కొమ్ముగూడెం లో కాంగ్రెస్ అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు పింగళి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ హామీలను ఇంటి ఇంటికి వెళ్ళి వివరిస్తూ కొక్కిరాల రాఘుపతి రావు ట్రస్ట్ ద్వారా అనేక సేవలు అందించారని అన్నారు. ఈ సారి పి ఎ స్ ఆర్‌కి అవకాశం ఇవ్వాలని ప్రతి ఇంటి ఇంటికి వెళ్ళి ఓటర్లను కలిశారు. బీఆర్‌ఎస్ పార్టీ 10 సంవత్సరాలు పాలించి ఏలాంటి అభివృద్ధి చేయలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలుమెల రాజు, మండల యూత్ అధ్యక్షులు అంకతి శ్రీనివాస్, ఎంపీటీసీ సందెల సుజాతసురేష్, గ్రామ అధ్యక్షులు దుమ్మని సత్తయ్య, పొన్నం తిరుపతి,ఎండి జలీల్, కాంద్ర శంకరయ్య, రఘు,సిలివెరి లక్ష్మణ్, చిందం చుక్కన్న,బైరం రవి, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన కల్పించాలి

- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి
- రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థినులు



కొత్తపల్లి, నవంబర్ 11, (మనం న్యూస్): విద్యార్థులకు వివిధ క్రీడల పట్ల అవగాహనతో పాటు శిక్షణ కల్పించి అందులో పాల్గొనేలా ఉత్సాహాన్ని నింపాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సమావేశానికి ముఖ్యఅతిదిగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యార్థులకు క్రీడల పట్ల ఉత్సాహాన్ని పెంపొందించి తగిన పారితోషికాలను అందజేయాలని చెప్పారు. విద్యార్థులు వివిధ క్రీడా పోటీలలో పాల్గొని అద్భుతమైన విజయాలను సాధించి సమాజంలో ముందంజలో నిలవాలని కోరారు. ప్రత్యేకంగా తరగతి గదుల్లో భోదిస్తున్న. విషయాలను మరింత ఉత్సాహంగా తెలుసుకోవడానికై మరియు అందులో విజయం సాధించడానికై క్రీడల్లో పాల్గొని విశేష ప్రతిభను కనబరచాలని కోరారు. అందుకు అనుగుణంగా విద్యార్థులకు కళాశాలలో వివిధ క్రీడలలో నిష్ణాతులైన వ్యాయామ అధ్యాపకులచే శిక్షణ ఇప్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు తగిన ప్రోత్సాహకాలను అందజేస్తు వారిలో పోటీతత్వాన్ని వెలికి తీస్తూ వివిధ పోటీలకు ఎంపిక చేస్తున్నామని చెప్పారు. ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎస్.జి.ఎఫ్. జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో కళాశాలకు చెందిన విశ్వాని, నిహారిక, వర్ష అండర్-19 బాలికల విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చబడమే కాకుండా నేటి నుంచి మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు సంతోషం వ్యక్తం చేశారు. విజేతలందరికి పుష్పగుచ్చాలతో పాటు అర్హత పత్రాలను అందజేస్తూ రాష్ట్ర స్థాయిలోను అద్భుత విజయాలను నమోదు చేసి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల సంబంధిత అంశాలపై నేరుగా ఫిర్యాదులు చేయవచ్చు

- పరిశీలకులు గౌతమ్ సింగ్

నిజామాబాద్, నవంబర్ 11, (మనం న్యూస్): నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్ శాసనసభ నియోజకవర్గాల ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి అంశమైనా తనకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని ఎన్నికల సాధారణ పరిశీలకులు గౌతమ్ సింగ్ సూచించారు. శనివారం ఆయన ఎంసిఎంసి సెంటర్ ను సందర్శించిన సందర్భంగా మాట్లాడుతూ, అర్బన్, రూరల్ సెగ్మెంట్లలో ఎన్నికలతో ముడిపడిన ఏ విషయమైనా తన దృష్టికి తీసుకురావచ్చని ప్రజలకు సూచించారు. సెలవు దినాలలో మినహాయించి మిగతా అన్ని దినాలలో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు తాను నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రోడ్లు-భవనాల శాఖ అతిథి గృహంలో అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుండి 10.30 గంటల వరకు తనకు నేరుగా కలిసి పై రెండు నియోజకవర్గాల ఎన్నికల సంబంధిత అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు చేయవచ్చని, సలహాలు, సూచనలు అందించవచ్చని పరిశీలకులు సూచించారు. నేరుగా కలిసేందుకు వీలుపడని వారు సెల్: 8332021749 కు ఫోన్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



మంచిర్యాల, 11, అక్టోబర్: (మనం న్యూస్): చెన్నూర్ నియోజకవర్గం జైపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు పెరుగుతున్నాయి. తాజాగా మండలంలోని వేలాల గ్రామం నుంచి వందమంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి వేలాల గ్రామ ఎంపిటిసి బుడే రాజ బాబు రాజేశ్వరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చెన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వివేక్ వెంకటస్వామి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులిద్దరూ భూకబ్జాదారులే

- పేదల కోసం రాజీలేని యుద్ధం చేస్తున్న చరిత్ర నాది
- న్యాయ నిర్ణేతలు మీరే.... ఆలోచించి ఓటేయండి
- కరీంనగర్ ప్రజలకు బండి సంజయ్ వినతి
- బండి సమక్షంలో భారీ చేరికలు



కరీంనగర్ బ్యూరో, నవంబర్ 11, (మనం న్యూస్): కరీంనగర్ లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులిద్దరూ భూకబ్జాదారులేనని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. సదరు వ్యక్తులు పేదల భూములను సైతం వదల్లేదని, నిరంతరం వీరి భూభాగోతాలపై ఎంతో మంది బాధితులు మీడియా సాక్షిగా గోడు వెళ్లబోసుకున్నారని చెప్పారు. అవినీతిలో నువ్వా నేనా? అన్నట్లు పోటీ పడుతున్నారని ఎద్దేవా చేశారు. మచ్చలేని రాజకీయ జీవితం తనదని, ధర్మ రక్షణ కోసం, పేదల పక్షాన అలుపెరగని యుద్ధం చేస్తున్న చరిత్ర తనదని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలని, ఆలోచించి ఓటేయాలని కోరారు. శనివారం కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో భారీ ఎత్తున యువకులు, వివిధ పార్టీల నాయకులు బిజెపిలో చేరారు. వీరందరికీ బండి సంజయ్ కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కరీంనగర్ రూరల్ మండలంలోని మందుల పల్లి గ్రామంలో మందుల సామాజిక వర్గానికి చెందిన పరుశురాం సహా 15 మంది బీజేపీలో చేరారు. కరీంనగర్ లోని 15వ డివిజన్ రాంనగర్ కు చెందిన ప్రవీణ్ ఆధ్వర్యంలో దాదాపు 100 మంది యువకులు పార్టీలో చేరారు. శివప్రసాద్, సాగర్ గౌడ్, చరణ్, అనిల్ కుమార్, రాజకుమార్ నాయక్, శివకుమార్ గౌడ్, సాయి చరణ్, సాయి నవీన్, సంజీవ్, నరేశ్, విష్ణు, మణికుమార్ తదితరులున్నారు. అలాగే 11వ డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ నాయకులు ఓదెల యాదవ్, వినయ్ యాదవ్, కనకరాజు, కోల నర్సయ్య, శశికుమార్, మహదేవుని రాజ్ కుమార్, రాకం విజయ్ కుమార్, సాయికుమార్, చరణ్, రాకేశ్, రాహుల్, జైరాం సహా 30 మంది నాయకులు బండి సంజయ్ సమక్షంలో కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం బండి మాట్లాడుతూ ఎంపీగా గెలిపిస్తే బండి సంజయ్ కరీంనగర్ కు చేసిందేమీ లేదంటూ బీఆర్ఎస్ నాయకులు తనపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. కరీంనగర్ లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర ప్రభుత్వ నిధుల నుంచి చేపడుతున్నవేనన్నారు. తీగలగుట్టపల్లి ఆర్వోబీ, స్మార్ట్ సిటీ నిధులన్నీ కేంద్రానివేనని, సర్కస్ గ్రౌండ్, ఆర్ట్స్ కాలేజీ, ఉమెన్స్ కాలేజీ అభివృద్ధికి తానే నిధులు కేటాయించినట్లు తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ పనులకు, జాతీయ రహదారుల విస్తరణకు చివరకు వైకుంఠ ధామాల నిధులు కేంద్రానివేనని తెలిపారు. నిధులు తాను తీసుకొస్తే కొబ్బరికాయ మాత్రం బిఆర్ఎస్ నేతలు కొట్టి తామే నిధులు ఖర్చు చేస్తున్నట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటని సంజయ్ వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలని, ఆలోచించి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికల నియమావళి అమలుకు పకడ్బందీ చర్యలు

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



నిజామాబాద్, నవంబర్ 11, (మనం న్యూస్): ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా పకడ్బందీ చర్యలు చేపట్టామని, నోడల్ అధికారుల పర్యవేక్షణలో సంబంధిత కమిటీల ద్వారా నిరంతర పరిశీలన జరిపిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లాకు కేటాయించబడిన ఎన్నికల సాధారణ పరిశీలకులు గౌతమ్ సింగ్, సుబ్రా చక్రవర్తి, లలిత్ నారాయణ సింగ్ సందు, పోలీస్ శాఖకు సంబంధించిన అబ్జర్వర్ రుతురాజ్‌లు శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో నోడల్ అధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు చేపట్టిన చర్యల గురించి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అబ్జర్వర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. బాల్కొండ నియోజకవర్గం పరిధిలోని నాలుగు పోలింగ్ కేంద్రాలు రాజన్నసిరిసిల్ల జిల్లాలోకి వస్తాయని, నిజామాబాద్ రూరల్ సెగ్మెంట్ పరిధిలోని గుడిలింగాపూర్ గ్రామంలో ఓటర్ల సౌకర్యార్థం ఈసారి కొత్తగా పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 36 మండలాలు ఉన్నాయని, 1549 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎలక్షన్ కోడ్ తు.చ తప్పకుండా అమలయ్యేలా అన్ని చర్యలు తీసుకున్నామని, సంబంధిత కమిటీలను నియమించి పకడ్బందీ పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. అభ్యర్థులు, ఆయా పార్టీల ఎన్నికల వ్యయాన్ని లెక్కించేందుకు ఏర్పాటు చేసిన కమిటీలు ఇప్పటికే క్షేత్రస్థాయి నుండి అన్ని విధాలుగా పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. నిరంతరం సోదాలు నిర్వహిస్తూ రూ. 3.82 కోట్ల పైచిలుకు నగదును, రూ. 78 లక్షల విలువ చేసే బంగారం, వెండి, ఇతర వస్తువులను సీజ్ చేశాయని వివరించారు. పట్టుబడిన నగదుకు సంబంధించి ఆధారాలు కలిగి ఉన్న వారికి గ్రీవెన్స్ కమిటీ ద్వారా పరిశీలన జరిపించి నగదును తిరిగి అందజేస్తున్నామని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా ఐడిఓసిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, సి.విజిల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. ఫిర్యాదులు అందిన వెంటనే ఎఫ్.ఎస్.టీ, ఎస్.ఎస్.టీ బృందాలు తక్షణం స్పందించేలా చర్యలు తీసుకున్నామని, వారి వాహనాలకు అధునాతన పీటీజెడ్ కెమెరాలను ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ చేస్తున్నామని వివరించారు. అలాగే సరిహద్దున గల మహారాష్ట్ర నుండి మద్యం, ఇతర వస్తువులను జిల్లాకు అక్రమంగా తరలించకుండా సరిహద్దు ప్రాంతాల్లో నాలుగు చోట్ల అంతర్రాష్ట్ర చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, సి.సి కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఈవీఎంల మొదటి ర్యాండమైజెషన్ పూర్తి చేసి నియోజకవర్గ కేంద్రాలకు తరలించి స్ట్రాంగ్ రూంలలో భద్రపర్చామని, పోలింగ్ సిబ్బందికి సైతం శిక్షణ తరగతులు నిర్వహించామని, మలివిడత ర్యాండమైజెషన్ ద్వారా ఆయా పోలింగ్ కేంద్రాలలో విధులను కేటాయిస్తామని అన్నారు.7131 మంది సిబ్బంది పోలింగ్ విధుల్లో పాల్గొనున్నారని తెలిపారు. ఈ నెల 18 న ఈవీఎంల రెండవ విడత ర్యాండమైజెషన్ చేపట్టి ఆ జాబితా ప్రకారంగా పోలింగ్ స్టేషన్లకు కంట్రోల్, బ్యాలెట్ యూనిట్లు, వివి.ప్యాట్లు కేటాయిస్తామని, ఈ.సీ ఆదేశాలకు అనుగుణంగా 25 శాతం సీ.యూ, బీ.యూలు, 40 శాతం వివి.ప్యాట్లు అదనంగా (రిజర్వు) కేటాయించడం జరుగుతుందన్నారు. జిల్లా పరిధిలోని ఆరు నియోజకవర్గాలకు గాను 128 మంది అభ్యర్థులు 230 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారని చెప్పారు. 80 ఏళ్ళు పైబడిన సీనియర్ సిటిజన్లు, నలభై శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యంగా ఓటర్లు జిల్లాలో 41499 మంది ఉండగా, వారిలో 2460 మంది ఇంటి నుండి ఓటు వేసేందుకు దరఖాస్తు చేసుకున్నారని, ఈ మేరకు వారి ఇళ్లకు వెళ్లి ఓటింగ్ నిర్వహించేందుకు ఈ.సీ మార్గదర్శాలకు అనుగుణంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అత్యవసర సర్వీసులకు చెందిన మరో 56 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు దరఖాస్తులు అందించారని వివరించారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సెంటర్, కంట్రోల్ రూంలను సాధారణ పరిశీలకులు సందర్శించి పనితీరును పరిశీలించారు. అదేవిధంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించారు. కౌంటింగ్ హాల్స్, స్ట్రాంగ్ రూంలు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ తదితర వాటిని పరిశీలించారు. వీరి వెంట అదనపు కలెక్టర్లు పి.యాదిరెడ్డి, చిత్రామిశ్రా, నగర పాలక సంస్థ కమిషనర్ మకరందు, అదనపు డీసీపీ జయరాం తదితరులు ఉన్నారు.

## బలవంతపు రాజకీయాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

- బిజెపి అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి



ఆర్మూర్, నవంబర్ 11, (మనం న్యూస్): బీజేపీ అభ్యర్థి రాకేష్ రెడ్డి ఎన్నికల ప్రచారం ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపెట్ మండలం వెల్మాల్, కొల్పూర్,బజార్ కొత్తూరు గ్రామములో నిర్వహించారు.మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులతో స్వాగతం పలికారు. యువత రాకేష్ రెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ నడిచారు, రాకేష్ రెడ్డి మాట్లాడుతూ వెల్మల్ అంటే తనకు ప్రత్యేక అనుంబధం ఉందని తనతో పాటు గల్ఫ్ లో లేబర్ పని చేసిన వారు ఉన్నారు.ఎంపీ అరవింద్ కి కూడా వెల్మల అంటే ఇష్టం అని జ్ఞాపకాలు గుర్తుచేశారు. ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లు ఇండ్లు ఉన్నాయని అభివృద్ధి కాకుండా రౌడీయిజం చేస్తున్న ఎమ్మెల్యే అని,బలవంతపు రాజకీయం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి, సాయి, మరాంపల్లి గంగాధర్, ప్రవీణ్, ఎంపిటీసీ రాజు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నిజామాబాద్, నవంబర్ 11, (మనం న్యూస్): దీపావళి పండుగను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరి జీవితాల్లో కష్టాలు అనే కారుచీకట్లు తొలగిపోయి, చిరుదివ్వెల వెలుగుల వలే అనునిత్యం సుఖ సంతోషాలు విలసిల్లాలని వారు ఆకాంక్షించారు. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకునే దీపావళి పండుగను ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకోవాలని హితవు పలికారు.

## విజయ్ హైస్కూల్‌లో 42వ టాలెంట్ షో..

- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



ఆర్మూర్, నవంబర్ 11, (మనం న్యూస్): ఆర్మూర్ పట్టణం లోని విజయ్ హై స్కూల్ లో 42వ టాలెంట్ షో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికిముఖ్యఅతిదిగా సినిమా ఆర్టిస్ట్ శ్రీమతి రాజశ్రీ, రామ సంధిలియా పాల్గొన్నారు. వీరికి విజయ్ స్కూల్ యజమానురాలు డాక్టర్ అమృతలత, సభ వేదికపై సన్మానం చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్నకళానైపుణ్యం బైటికి రావాలంటే ఇలాంటి ప్రోగ్రాం ఎంతో ప్రాముఖ్యత చెందినదన్నారు. ప్రతి సవత్సరం విజయ్ హై స్కూల్ ఆర్మూర్ లో ఇలాంటి టాలెంట్ షో ప్రోగ్రాం జరగడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల కు చదువుతో పాటు ఆటలు పాటలు ఎంతో ప్రాముఖ్యం అని అన్నారు. విద్యార్థుల నృత్యలు ఆకట్టుకున్నాయి వచ్చిన అతితులకువిజయ్ స్కూల్ యాజమాన్యం గౌరవంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ కవిత దివాకర్,కిరణ్ బాల, వసంత, అలాగే పిల్లల తల్లి దండ్రులు పెద్దలు స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# గంజాయి కేసులో నలుగురు అరెస్టు



సిరిసిల్ల అర్బన్, నవంబర్ 11, (మనం న్యూస్): సిరిసిల్ల పట్టణంలో గంజాయి రవాణా కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద 18 కిలోల గంజాయి, 2 బైక్ లు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ మేరకు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణానికి చెందిన ప్రణీత్, కృష్ణ, హశ్విత్ లు గతకొన్ని రోజులుగా జల్సాలకు ఆలవాటు పడి మాచారెడ్డి మండలం అక్కాపూర్ గ్రామానికి చెందిన బట్ట రవీందర్ దగ్గర గంజాయి కొని తాగుతూ, గంజాయి తాగే వారికి అధిక రేటుకి అమ్ముతున్నాడని తెలిపారు. నాలుగు రోజుల క్రితం నిదితులు ప్రణీత్, కృష్ణ, హశ్విత్‌లు బట్ట రవీందర్ దగ్గరికి గంజాయి కోసం వెళ్ళన క్రమంలో ఒక్కొక్కరు 10 వేల రూపాయల చొప్పున ముగ్గురు కలిసి మొత్తం 30 వేల రూపాయలను రవీందర్ కు ఇచ్చారని తెలిపారు. రవీందర్ నాలుగు రోజుల తర్వాత గంజాయి తీసుకొని సిరిసిల్లకు వచ్చి మీకు అప్పగిస్తానని చెప్పాడని అన్నారు. ఈ క్రమంలోనే శనివారం మద్యాహ్నం సిరిసిల్ల శివారులోని మానేరు వాగు ఒడ్డున మున్నూరు కాపు సంగ భవనం దగ్గరకు ఈగ కృష్ణ బైక్‌పై అంకర్ ప్రణీత్, అంకర్ హశ్విత్ లు వెళ్ళగా బట్ట రవీందర్ మాచారెడ్డి నుండి తన బైక్ పై 18 కిలోల గంజాను ఒక్కొక్కటి 2 కిలోల ఉండే విదంగా 9 పాకెట్లను ప్యాక్ చేసుకొని వచ్చి అంకర్ ప్రణీత్, అంకర్ హశ్విత్‌లకు అమ్ముతుండగా సిరిసిల్ల టాస్క్‌ఫోర్స్, సిరిసిల్ల టౌన్ పోలీస్ లు వారిని అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. వారి వద్ద నుండి మొత్తం 18 కిలోల గంజాయి, రెండు బైక్ లను స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ఈ గంజా కేసులో ఒక వ్యక్తి పరారీలో ఉన్నాడని, తనని త్వరలో పట్టుకుంటామన్నారు. గంజాయి నిందితులను పట్టుకున్న జిల్లా టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ కట్ల రవీందర్, ఎస్ఐ రవీందర్ నాయుడు, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, కానిస్టేబుల్స్ అక్షర్, మహిపాల్, శ్రీనివాస్, సిరిసిల్ల టౌన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాలు పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు జిల్లా పోలీస్ యంత్రంగం ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేసుకొని మండలాల్లో, గ్రామాల్లో నిత్యం తనిఖీలు నిర్వహిస్తు ముందుకు సాగుతుందని, గంజాయి, మరే ఇతర మత్తు పదార్థాలు అమ్ముతున్నట్లు, రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ కి లేదా డయల్100కు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు. సమావేశంలో డీఎస్పీ ఉదయ్ రెడ్డి, టాస్క్‌ఫోర్స్ సీఐ రవీందర్, ఎస్ఐ రవీందర్ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు గెలిస్తే పార్టీ మారమని గ్యారంటీ ఇస్తారా?

- బీజేపీని గెలిపిస్తే అర్హులందరికీ ఇండ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు ఇప్పిస్తా - అన్నపూర్ణమ్మ



భీంగల్, నవంబర్ 11, (మనం న్యూస్): బాల్కొండ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరేయడమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో భాగంగామాజీ ఎమ్మెల్యే, బాల్కొండ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ భీంగల్ మండలం జాగిర్యాల్ మరియు కుప్కాల్ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ మాట్లాడుతూముప్కాల్ గ్రామంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి అనుచరులు బిజెపి పార్టీకి చెందిన యువకులను బెదిరింపులకు గురిచేసారన్నారు. వారెన్ని బెదిరింపులకు గురిచేసిన బిజెపి యువకులు బయపడలేదన్నారు. రాష్ట్రంలో డబల్ ఇంజిన్ సర్కార్ వస్తే ప్రతీ వ్యక్తికి న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలిస్తే పార్టీ మారమని గ్యారంటీ ఇస్తారా అని విమర్శించారు. బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాలను రూపుమాపాలంటే బాల్కొండలో తప్పకుండా బిజెపిని గెలిపించాలని కోరారు. అనంతరం ముప్కాల్ మండలం నల్లూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అక్కవత్రి గంగారాం మరియు బీసీ నాయకులు కిషన్ బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్నగారి మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, మండల అధ్యక్షులు ములిగే మహిపాల్, అధికార ప్రతినిధి ర్యాడ రవీందర్, పిల్లో ల గంగస్వామి, సంజీవ్, రాజు, అరుణ్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మార్పు కావాలి... కాంగ్రెస్ గెలవాలి

- ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తాం
- రాజ్ ఠాకూర్ ను గెలిపిస్తేనే రామగుండం అభివృద్ధి
- టిపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

గోదావరిఖని, నవంబర్ 11, (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో మార్పు రావాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం గోదావరిఖనిలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో రామగుండం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్కాన్సింగ్ ఆధ్వర్యంలో జరిగిన జయభేరి సభలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌ను గెలిపిస్తేనే రామగుండం అభివృద్ధి చెందుతుందని అన్నా రు. సింగరేణిలో ఓ పెన్ కాస్టలు ప్రారం భించకుండా, బొగ్గు గనులను ప్రైవేటికరణ కాకుండా ఉండేందుకు అడ్డుగా కుర్చీ వేసుకుని కూర్చుం టారని చెప్పిన సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్‌లో కుర్చీలో కూర్చుని మందు తాగుతున్నాడని ఎద్దేవా చేశారు. రాజ్ ఠాకూర్‌ను గెలిపిస్తే ఈ ప్రాంతంలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ కృషి చే స్తుందన్నారు. కాం గ్రెస్ పార్టీ అధికా రంలోకి వస్తే మేనిఫెస్టోలో రూపొం దించిన ఆరు గ్యారంటీ పథకాలను నెరవేరుస్తుందని హామీ ఇచ్చారు. సింగరేణి ప్రైవేటీకరణ చేయకుండా చూస్తామని, సింగరేణి కార్మికులకు ఇన్కమ్ టాక్స్ రద్దు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఈ ప్రాంతంలో 1000 మెగావాట్ల పవర్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆర్ఎఫ్‌సిఎల్ బాధిత కుటుం బాలకు న్యాయం చేస్తూ, స్థానికులకే ఉద్యోగాలు కల్పించేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఈ ప్రాంతంలోని గోదావరి నదిపై కరకట్ట కూడా ఏర్పటు చేస్తామన్నారు. సింగరేణి కార్మికులు ఈ ప్రాంత ప్రజలు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు, మాజీ ఎంపీ గడ్డం వివేక్, హ ర్కర వేణుగోపాలరావు, పాత పెళ్లి ఎల్లయ్య, బొంతల రాజేష్, జనక్ ప్ర సాద్, మహంకాళి స్వామి, చుక్కల శ్రీనివాస్, పాతపెళ్లి రవి, ముస్తఫ, గట్లరమేష్, ఉల్లంల రమేష్, దీటి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ అవినీతి, నియంతృత్వ దోపిడీ పాలనకు చరమగీతం పాడాలి

- మాజీ ఐఎఎస్ అధికారి అకునూరి మురళి



కరీంనగర్, నవంబర్ 11, (మనం న్యూస్): రాష్ట్రంలో కొనసాగిన కెసిఆర్ అవినీతి, నియంతృత్వ పాలనకు ప్రజలు ఈ ఎన్నికల్లో ఓడించాలని మాజీ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ప్రెస్‌భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పరిపాలనలో విఫలం చెందారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలం అయ్యారని లక్షల కోట్ల రూపాయలతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యత లోపంతో పగులు ఏర్పడ్డాయని విమర్శించారు. పేదలకు కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇవ్వకపోవడం, దళిత బంధును రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయకపోవడం పట్ల ప్రభుత్వ వైఖరిని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆదివాసీ గిరిజనుల పైన దాడులకు పాల్పడుతుందని తెలిపారు. ప్రధాని ఆవాస్ యోజన కింద ఇప్పటివరకు పేదలకు ఇల్లు మంజూరు చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్‌ను, కేంద్రంలో బిజెపిలకు ఓటు వేయవద్దని రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర ద్వారా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కొరివి వేణుగోపాల్, మార్వాడి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో జోరందుకున్న చేరికలు



కరీంనగర్, నవంబర్ 11, (మనం న్యూస్): కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు జోరుగా కొనసాగుతున్నాయి. రోజురోజుకు ఇతర పార్టీల నుంచి చేరుతున్న వారితో కాంగ్రెస్ శిబిరం సందడిగా కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై శనివారం కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ అధ్వర్యంలో నగునూరు గ్రామానికి చెందిన భూపతి రెడ్డి, కృష్ణ రెడ్డి, ఎల్కపల్లి వీరేశం, మహేష్, కొత్తకొండ ప్రవీణ్‌లతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ వారికి కాంగ్రెస్ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. అదే విధంగా కరీంనగర్ 21 వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు అండెం ప్రభాకర్ రెడ్డి ఆ పార్టీ విధి విధానాలు నచ్చక పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. ఆయనతోపాటు ఎడ్ల లక్ష్మణ్, ఎడ్ల శివ, తిరుపతి రెడ్డి, సాగర్, రఘుపతి రెడ్డి, రాజగోపాల్ రెడ్డి ని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో 21వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సా గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక సుభాష్ నగర్ 23 వ డివిజన్‌కు చెందిన బిట్ల రవికుమార్‌తో పాటు 30 మందికిపైగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పురుమల్ల శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి మైనార్టీ ప్రెసి డెంట్ మహమ్మద్ తాజ్, టౌన్ మైనార్టీ ప్రెసిడెంట్ అఖిల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పడాల రాహుల్, అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉద్యోగ కల్పనకు కృషి చేస్తా

- హుజురాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్

హుజురాబాద్ టౌన్, నవంబర్ 11, (మనం న్యూస్): హుజూరాబాద్ నియోజకవర్గంలో మండలానికో స్టడీ సెంటర్, డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటుచేసి యువత పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని, అలాగే పరిశ్రమలు ఏర్పాటు చేసి యువత ఉద్యోగ కల్పనకు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణ వ్ అన్నారు. శనివారం నిర్వహించిన తెలంగాణ జన సమితి ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మద్ద తు తెలిపినందుకు తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ కు కృతజ్ఞతలు తెలిపారు. హుజూరాబాద్‌ను పివి జిల్లాగా ఏర్పాటు చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ యువత సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. అనంతరం ప్రొఫెసర్ కోదండరాంమండలంలోని సింగపూర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్ ఇంటికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు, రాష్ట్ర నాయకులు అంబటి శ్రీనివాస్, జగ్గారెడ్డి, బొన గాని రవీందర్, డి. వెంకట మల్లయ్య, అరికిల్ల స్రవంతి, మెరె గణేష్, జిల్లా నాయకులు సతీష్ యాదవ్, కనకం కుమారస్వామి, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## మానాల గిరిజన తండాలను అభివృద్ధి పథంలో నిలిపిన ఘతన కేసీఆర్‌దే

- 2200 ఎకరాల పోడు పట్టాలు వచ్చిన ఏకైక గ్రామం మానాల
- కాంగ్రెస్‌ను నమ్మితే కుక్క తోకతో గోదారి ఈదినట్లే

భీంగల్, నవంబర్ 11, (మనం న్యూస్) : మానాల గ్రామానికి మాటిచ్చి తప్పిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని బీఆరెస్ అభ్యర్థి వేముల ప్రశాంత్రెడ్డి విమర్శంచారు. మానాలను, మానాల గిరిజన తండాలను అభివృద్ధి పథంలో నిలిపిన ఘతన కేసీఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు. శనివారం ఆయన బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని మానాల గ్రామంలో, గిరిజన తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మానాలలో, అన్ని గిరిజన తండాల్లో మంత్రికి ఘన స్వాగతం లభించింది. గిరిజన మహిళలు, యువకులు మంత్రికి దారి పొడవున పూలు జల్లుతూ లంబాడా నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మానాల గ్రామంలో, బడి తండాలో, దేగావత్ తండాలో మంత్రి ప్రసంగించారు. మానాల పరిధిలో పదహారు గిరిజన తండాలుంటే అందులో 8 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చామని అన్నారు. దీంతో ఈ తండాల్లో మా తండాల్లో మా పాలన అనే గిరిజనుల కల తీరిందన్నారు. 8 పంచాయతీలు ఏర్పడటంతో 8 మంది సర్పంచులుగా, 8 మంది ఉప సర్పంచులుగా, 40 మంది వార్డు సభ్యులుగా ఎన్నికయ్యే అవకాశం గిరిజనులకు లభించిందన్నారు.

వారికి కావాల్సిన అభివృద్ధి పనులను అడిగి తీసు కునే హక్కు వచ్చిందన్నారు. మానాల గిరిజనుల పోడు భూముల కల నె రవేర్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. రాష్ట్రంలో 2200 ఎకరాల పోడు పట్టాలు వచ్చిన ఏకైక గ్రామం మానాల, మానాల తండాలు అని చెప్పారు. మిగిలిన కొంత మందికి సైతం పోడు పట్టాలు అందేలా కృషి చేస్తానన్నారు. మానాల- మరిమడ్లకు బీటీ రోడ్డు వేయాలని అరవై సంవత్సరాలు గిరిజనులు కోరుతూ వస్తుంటే కాంగ్రెస్, బీజేపీ, టీడీపీలు హామీలిచ్చి ఓట్లు వేయించుకున్నాయే గానీ రోడ్డు వేయలేదన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో ఈ రోడ్డును మంజూరు చేయించి పనులు పూర్తి చేయిస్తున్నానని గుర్తు చేశారు. మానాలకు బీటీ రోడ్డు, 6.50 కోట్లతో తండాలన్నింటికీ లింకు రోడ్లు, 4 కోట్లతో సీసీ రోడ్లు వేయించానన్నారు. మానాలలో ఎవరికైనా ప్రాణాల మీదకు వస్తే ఏ కోరుట్లకో, మెట్పల్లికో ఎడ్లబండిపై దవాఖానకు తీసుకెళ్లే పరిస్థితి నుంచి మానాలలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయించి ఇక్కడి ప్రజలకు వైద్య సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. మానాల ఈ ఎన్నికల. ప్రచారంలో మానాల మరియు అన్ని తండా గ్రామ పంచాయతీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గిరిజనులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం ఒకే ఒక్క అవకాశం ఇవ్వండి

- అన్నా అంటే నేనున్నా అని పలుకుతా
- సిరిసపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుంటా
- సిర్సపల్లిలో ఉన్న దేవాలయాలు కట్టిస్తా
- హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి



హుజురాబాద్ టౌన్, నవంబర్ 11, (మనం న్యూస్): ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మీరంతా నా వెంట ఉండి నన్ను గెలిపిస్తే మీ కష్టసుఖాల్లో నేను ఉంటానని నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఒక్కసారి అవకాశం కల్పిస్తే హుజురాబాద్ నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. గత 15 సంవత్సరాలుగా నియోజకవర్గంలోనే ఉంటూ ఏ ఇంట్లో కష్టమొచ్చిన మీరు ఏడిస్తే ఏడ్చాను నవ్వితే నవ్వాను అని అన్నారు. ఇప్పుడు మీరే నా బలం మీరే నా బలగం అని మీరు నా వెంట ఉంటే ఎంత దూరమైనా వెళ్తానని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం హుజురాబాద్ మండలంలోని సిర్సపల్లి, వెంకట్రావుపల్లి,పోతిరెడ్డి పేట గ్రామాల ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సిర్సపల్లిలోని శివాలయం,రామాలయం తోపాటు పోచమ్మ గుడిని నిర్మిస్తానని అన్నారు. అలాగే ఈ గ్రామం అంతా ఏక పక్షాన నిలబడి నాకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని కూడా దత్తత తీసుకుంటానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి ఇప్పటివరకు ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేసి ప్రజల మనసు గెలుసుకున్నాడని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ఎప్పుడు ఆలోచించి బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ మరోసారి పేద ప్రజల కోసం మేనిఫెస్టో రూపొందించారని, ఈ మేనిఫెస్టో పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతాయన్నారు. మేనిఫెస్టోలో సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు 3000 రూపాయలు అందించడంతోపాటు ఆరోగ్యశ్రీని 15 లక్షల పెంచుతామని అన్నారు. దీంతోపాటు ప్రతి కుటుంబానికి కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అనే పథకంతో 5 లక్షల ఉచిత బీమా అంది స్తూ గ్యాస్ సిలిండర్‌ని కూడా 400కి అందించనున్నామని అన్నారు. గత ఏడుసార్లు ఇక్కడి ఎమ్మెల్యే ఈటలకు అవకాశం కల్పించిన హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయాడని, నాకు ఒకే ఒక్క అవకాశం ఇస్తే హుజురాబాద్ రూపు రేఖలు మార్చి చూపిస్తానని అన్నారు. హుజురాబాద్‌ని సిద్దిపేట తరహాలో అభివృద్ధి చేసి చూపిస్తానని, అలా చేయకుంటే మరోసారి మీ ముందుకు వచ్చి ఓటు కూడా అడగనని అన్నారు. దీంతోపాటు నియోజకవర్గంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలతో పాటు కుల భవనాలు, మహిళా భవనాలతో పాటు రోడ్లు ,డ్రైనేజీలు అన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా గృహలక్ష్మి, బిసి లోన్లు పెట్టుకున్న వారికి కూడా అందరికీ అమలు చేస్తున్నామని, డిసెంబర్ 3 తర్వాత చెక్కులు కూడా పంపిణీ చేస్తామని అన్నారు. వేరు వేరుగా జరిగిన కార్యక్రమాల్లో మాజీమంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, ఎడవల్లి కొండాల్ రెడ్డి, బండ శ్రీనివాస్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు ఓటమి దయ్యం పట్టింది

(మొదటిపేజీ తరువాయి)



బ్యారేజీలు పగిలి పోయాయని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు ఖాళీ భూమి కనిపించినా, బాగున్న ఆడపిల్ల కని పించినా కన్నేస్తారని, ఆయన చేష్టలు ఢిల్లీ దాకా పాకిపోయాయని, అ లాంటి వ్యక్తిని జైల్లో పెట్టకుండా కేసీఆర్ సిగ్గు లేకుండా తన పక్కన పెట్టుకొని మళ్ళీ అతన్ని గెలిపించాలని ఓట్లు అడగడం ఎంతవరకు సమంజసమని, దీన్ని ప్రజ లు గమనించాలని కోరారు. చెన్నూరులోని మరొక ఎమ్మెల్యే బాల్క సుమ న్ గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో తనపై 100 కేసులున్నాయని, ఎదుటి వ్యక్తి గడ్డం వివేక్‌కు 100 కోట్లు ఉన్నాయని పేర్కొని నేడు అధికా రంలోకి వచ్చిన తర్వాత ఏ వ్యాపారం చేసి కోట్లు సంపాదించారని ప్రశ్నిం చారు. బాల్క సుమన్ సంపాదన అంతా కూడా ఇసుక మాఫియా, సింగరే ణి భూముల కబ్జాలతో కోట్లు సంపాదించారని, ఇలాంటి కబ్జాకోర్ల నుండి ఈ ప్రాంతాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఈ మధ్యలో కేసీఆర్ పిచ్చి లేసినట్లు మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదు, కర్ఫ్యూలు ఉంటాయని ఆరోపిస్తు న్నారని, రైతుల ఉచిత కరెంటుకు పెటెంట్ కాంగ్రెస్ పార్టీదేనని, 2004 సంవత్సరంలో అప్పటి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి రైతుల కు 9గంటల ఉచిత కరెంటు ఇవ్వడంతో పాటు ఆరోజు ఉన్న రైతు బకాయిలు 1200కోట్లు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ధరణికంటే మంచి సాధనాన్ని తీసుకు వచ్చి రైతు భరోసా కింద ఎకరా నికి రైతులకు, కౌలు రైతులకు 15వేల చొప్పున ఎకౌంట్లో వేస్తామని, రైతు కూలీలకు ప్రతి సంవత్సరం రూ.12 వేలు, చేయూత పథకం కింద పెన్షన్ దారులకు రూ. 4వేలు, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెలా 2వేల 500 రూపాయలు, పేదలకు రెండు వందల యూనిట్ల ఉచిత కరెం టు, అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద రూ. 5లక్షలు, రూ. 5వంద లకే గ్యాస్ సిలిండర్, బ్యాంకు భద్రత కింద చదువుకున్న వారికి రూ. 5 లక్షలు అందిస్తామని హామీ ఇచ్చారు. చెన్నూ రు బెల్లంపల్లి నియోజకవ ర్గంలోని నేతకానిలకు సముచిత న్యాయం కల్పిస్తామని ఆయన హామీ ఇ చ్చారు. తెలంగాణ రాష్ట్రాన్నిచ్చిన కాంగ్రె స్ పార్టీని ఆదరించి చెన్నూర్, బె ల్లంపల్లిలో గడ్డం వినోద్, గడ్డం వివేక్ లను భారీ మెజార్టీతో గెలిపించాల ని విజ్ఞప్తి చేశారు. ఈ సభలో కాం గ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరా ల సురేఖ, బెల్లంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వినోద్, చెన్నూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి గడ్డం వివేక్, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మంచిర్యాల జెడ్పి చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, ఐఎన్టీయూసీ నాయకులు జనక్ ప్రసాద్, పిసిసి ప్రధాన కార్యదర్శి గోమాస శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేవి ప్రతాప్, పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం చూసి ఓటేయండి



పెన్‌పహాడ్, నవంబర్ 11 (మనం న్యూస్): అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ప్రజలు ఓట్లు వేయ్యాలని రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని అనంతారం, నాగులపాటి అన్నారం, నారాయణగుడెం గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 65 సంవత్సరాలు పాలించి ప్రజలను హరిగోస పెట్టిన పార్టీలు ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సాగు, త్రాగు నీటిని అందించి జనం గుండెల్లో సిఎం కేసీఆర్ నిలిచారని అన్నారు. 6 గ్యారెంటీలని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్నాటకలో పరిస్థితి ఏంటో ప్రజలకు చెప్పాలని తెలిపారు. ఇచ్చిన హామీలను వందశాతం నేరవేర్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని, 5 సం. పాలించే వ్యక్తులను ఎన్నుకోవడంలో ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయ్యాలని అన్నారు. మరోపార్టీ బీజేపీ, ఆ పార్టీ పాలిత రాష్ట్రాలలో రైతుబంధు, బీమా, 24 గం. విద్యుత్, కళ్యాణ లక్ష్మి, వంటి సంక్షేమ పథకాలను ఎందుకు తెలేదో సమాధానం చెప్పాలని అన్నారు. నేటికి ఆయా రాష్ట్రాలలో వృద్దాప్య పెన్షన్‌ను రూ.400లే చెల్లిస్తున్నారని, అనేక రంగాలలో తెలంగాణనే నెంబర్‌వన్‌గా నిలిచిందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయాన్ని ప్రజలుకట్టబెడితే ఇచ్చిన మ్యానిఫెస్టో ప్రకారం రూ.400 గ్యాస్‌సిలిండర్, భాగ్యలక్ష్మి పేరుతో మహిళలకు రూ.3000, ఆసర పెన్షన్ రూ.5000, దివ్యాంగులకు రూ.6000 పెన్షన్ అందిస్తామని, అలాగే అన్నపూర్ణ పథకం కింద ప్రతి రేషన్‌కార్డు దారుడికి సన్నబియ్యం అందిస్తామని, సూర్యాపేట డ్రైఫ్రూట్ పారిశ్రామిక హబ్‌గా ఏర్పాటు చేసి యువతకు ఉపాధికల్పిస్తామని అన్నారు. హస్తం పార్టీతో పేదలకు ఒరిగిందేమిలేదని కేవలం ముఖ్యమంత్రి కుర్చీ కోసమే కొట్లాడుకోవడమే తప్ప ప్రజలకు చేసేదేమి ఉండదని పేర్కొన్నారు. అలాంటి పార్టీకి ఓటు వేయడమంటే ఆకలి మీదనున్న తోడేలు గొర్రెల మందపై పడటమే అన్నారు. పేట నియోజకవర్గ ప్రజలు మూడవసారి ఆశీర్వదించి తనను అసెంబ్లీ పంపిస్తే అనుకున్న పద్దతిలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. అనంతరం వివిధ పార్టీల నుండి మంత్రి సమక్షంలో పలువురు బిఆర్ఎస్ కండువ కప్పుకున్నారు.

## కేసీఆర్... ఎవరు సన్నాసో తేల్చు



చొప్పదండి, నవంబర్ 11 (మనం న్యూస్): ధరణి గురించి మాట్లాడితే నన్ను సన్నాసి అంటున్నడు.. నాకేం తెల్వదట. ఇదిగో కేసీఆర్. ఎన్నికల కమిషన్‌కు నువ్వు ఇచ్చిన అఫిడవిట్ ఇది.. 'నాకు మొత్తం 53 ఎకరాల 30 గుంటల భూమి మాత్రమే ఉందని పేర్కొన్నావ్.. కానీ ధరణి రికార్డుల్లో మాత్రం 53 ఎకరాల 31 గుంటల భూమి ఉన్నట్లు చూపుతుంది.. అంటే గుంట భూమి ఎక్కువ చూపుతోంది.. దీనిని కరెక్ట్ చేయాల్సి ఉంది'' అని రాసిచ్చినవ్ కదా.... ఇది ఎవరి తప్పు... ఇప్పుడు ఎవరు సన్నాసి? నువ్వే పెద్ద సన్నాసివని ఒప్పుకుంటవా? నీదో దిక్కుమాలిన ప్రభుత్వమని నీకు అనిపిస్తలేదా..? ఇట్ల తెలంగాణ రైతుల భూముల ఎవరెవరి రికార్డులు తారుమార్జేసినవ్... ధరణి పేరుతో ఎందరి జీవితాలతో ఆడుకుంటున్నవ్'' అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ సిఎం కెసిఆర్‌పై ఫైర్ అయ్యారు. ప్రతి సమావేశంలో ధరణి గురించి గొప్పగా చెప్పుకునే కెసిఆర్, కెటిఆర్‌లు ఇప్పుడేం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. శనివారం కరీంనగర్ జిల్లా చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి చొప్పదండి నియోజకవర్గ అభ్యర్థి బొడిగె శోభ, పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి సహా పలువురు జిల్లా నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వస్తే తానే సిఎం అవుతానని చెప్పడం లేదని, ముఖ్యమంత్రిగా ఎవరిని చేయాలనేది ఎన్నికైన ఎమ్మెల్యేలు నిర్ణయిస్తారన్నారు. ఎమ్మెల్యేల అభిప్రాయాల మేరకు పార్టీ అధిష్టానం సిఎం అభ్యర్థిని ప్రకటిస్తుందని స్పష్టం చేశారు. సామాన్య కార్యకర్తనైన తనకు ఎంపీగా, రాష్ట్ర అధ్యక్షుడిగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదవులిచ్చి గౌరవించిన పార్టీ బీజేపీయేనన్నారు. పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయమే తనకు శిరోధార్యమన్నారు. ప్రధాని సహా పార్టీ జాతీయ నాయకత్వం అధికారికంగా ప్రకటించిన నేపథ్యంలో తెలంగాణలో పార్టీ అధికారంలోకి వస్తే బీసీ నాయకుడే ముఖ్యమంత్రి అవుతారని ఉద్ఘాటించారు. చొప్పదండిలో బొడిగె శోభ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వేసిన శిలాఫలకాలపై బీఆర్ఎస్ నేతలు పోస్టర్లు వేయించడం సిగ్గు చేటని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ నాయకులకు దమ్ముంటే చేసిన అభివృద్ధి మాట్లాడాలని, అంతే తప్ప పోస్టర్లతో శోభ చేసిన అభివృద్ధి ప్రజలకు తెలియకుండా చేయాలనుకోవడం మూర్ఖత్వమని వ్యాఖ్యానించారు. దుబ్బాక, జిహెచ్ఎంసి, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ ఇలానే వ్యవహరించిందని, చివరకు బీజేపీ దమ్ము చూపి ఘన విజయం సాధించిందని బండి అన్నారు. బీజేపీ గ్రాఫ్‌ను దెబ్బతీస్తూ, కాంగ్రెస్ గ్రాఫ్‌ను పెంచే కుట్రకు కెసిఆర్ తెరతీశారన్నారు. పొరపాటున బీఆర్ఎస్ గానీ, కాంగ్రెస్ గానీ అధికారంలోకి వస్తే కొద్ది నెలల్లోనే ఎన్నికలు రావడం తథ్యమని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే కెటిఆర్ సిఎం అవుతారని, తక్షణమే హరీష్‌రావు, కవిత, సంతోష్‌రావు పార్టీనుంచి బయటకు వస్తారని జోస్యం చెప్పారు. కెటిఆర్ అహంకారం, బాడీ లాంగ్వేజ్‌ను బట్టి ఆ పార్టీలో ఎమ్మెల్యేలెవరూ ఉండే పరిస్థితి లేదని వ్యాఖ్యానించారు. అలాగే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సీఎం పదవి కోసం అందరూ కొట్లాడుకుంటారని, రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, జానారెడ్డి, కోమటిరెడ్డి సహా ప్రతి ఒక్కరూ తమకే సీఎం కావాలని గోల పెడతారని, ఈ కొట్లాటలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని పేర్కొన్నారు. తెలంగాణలో సుస్థిర పాలన కావాలంటే ప్రజలు బీజేపీకే మద్ధతివ్వాలని సంజయ్ పిలుపునిచ్చారు. బీజేపీ గెలిస్తే బిసి వ్యక్తి ముఖ్యమంత్రి అవుతారన్నారు. బిఆర్ఎస్ ఓడిపోతుందని కేసీఆర్‌కు అర్థమై, ఓడిపోయే బిఆర్ఎస్ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు డబ్బు సంచులు పంపుతున్నారని ఆరోపించారు. వాళ్లు గెలిచాక బిఆర్ఎస్‌లోకి వచ్చేలా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేలా లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారన్నారు.

## బీఆర్ఎస్‌ను గద్దె దించుదాం

- భూనిర్వాసితులకు న్యాయం చేస్తాం
- పెప్పర్ స్ప్రేతో దాడి చేస్తే మతి భ్రమిస్తుందా
- సెంటిమెంట్‌కు హుస్నాబాద్ డెవలప్‌మెంట్‌కు సిద్దిపేటనా
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్




హుస్నాబాద్, నవంబర్ 11, (మనం న్యూస్): ప్రజలను అరిగోస పెడుతున్న బీఆర్ఎస్ సర్కార్‌ను గద్దె దించుదామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. మండలంలోని పోతారం(ఎస్), మాలపల్లి, నాగారం, వంగరామయ్యపల్లి, బల్లునాయక్ తండా, మీర్జాపూర్, జిల్లెలగడ్డ, మడద, రాములపల్లి, మహ్మమదపూర్, ఉమ్మాపూర్, గాంధీనగర్, తోటపల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నెలలోపు గౌరవెల్లి ప్రాజెక్టు భూనిర్వాసితులకు సరైన న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గౌరవెల్లి భూనిర్వాసితులకు సరైన న్యాయం జరగలేదని, ఉద్యమాలు చేస్తే ఆడ, మగ అని తేడా లేకుండా వందలాది మంది పోలీసులతో దాడి చేపించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. అధికారంలోకి వచ్చి పదేళ్ళు గడుస్తున్న గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను పూర్తి చేయకపోవడం సిగ్గుచేటన్నారు. స్థానిక ఎమ్మెల్యే అసమర్థత వల్లనే ప్రాజెక్టు జాప్యం అయ్యిందన్నారు. సెంటిమెంట్‌కు హుస్నాబాద్ డెవలప్‌మెంట్‌కు మాత్రం సిద్దిపేటనా అంటూ ఆయన ప్రశ్నించారు. పెప్పర్ స్ప్రే కొట్టింది కళ్ళకు అయితే మెదడు పని చేయడం లేదంటున్నారు. బిడ్డా. సతీశ్ జాగ్రత్తగా మాట్లాడు అంటున్నారు. కారు పని అయిపోయింది..కారు టైర్ పంచర్ అయ్యిందన్నారు. పెప్పర్ స్ప్రేతో దాడి చేస్తే మతి భ్రమిస్తుందా అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని ఆయన తెలిపారు. కేసీఆర్ నియంతృత్వ పాలనకు చరమగీతం పాడుదామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి, డిసిసి కార్యదర్శి చిత్తారి రవీందర్, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మండల అధ్యక్షుడు బంక చందు, నాయకులు అక్కు శ్రీనివాస్, వెన్న రాజు, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.



## ఎన్నికల ప్రచార జోరు పెంచిన సతీష్ బాబు

- పొన్నం ప్రభాకర్ పెప్పర్ స్ప్రే వల్ల మతిభ్రమించి మాట్లాడుతున్నాడు
- భీమదేవరపల్లి మండలంలో బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారం



భీమదేవరపల్లి, నవంబర్ 11, మనం న్యూస్ : భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్, బొల్లోనిపల్లి, రాంనగర్, మంగళపల్లి, విశ్వనాధ కాలనీ, వేలేరు మండలం ఎర్రబెల్లి గ్రామాలలో హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి గ్రామ గ్రామాన ప్రజలు సతీష్ కుమార్ కు బ్రహ్మరథం పట్టారు. మంగళ హారతులతో, డప్పు చప్పులతో, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్, బీఆర్ఎస్ ఎన్నికలు ఇంచార్జ్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ లతో కలిసి ఈనెల 30 వ తారీకు జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ కారు గుర్తుకు ఓటేసి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించాలని హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని, హుస్నాబాద్ మున్సిపాలిటీని సమగ్రంగా అభివద్ధి చేశానని ఈ అభివద్ధి ఇలాగే కొనసాగుతుందని ప్రజలందరూ ప్రతీపక్ష పార్టీ నాయకుల కలబొల్లి మాటలకు ప్రలోభాలకు గురికావద్దని పొన్నం ప్రభాకర్ పార్లమెంట్లో పేపర్స్ స్ప్రే చేసినప్పటి నుండి మతి భ్రమించి మాట్లాడుతున్నాడు ఆయన మాటలు పట్టించుకోవద్దు కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బలపరచాలని కారు గుర్తుకు ఓటెయ్యాలని పిలుపునిచ్చారు. గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి భూ నిర్వాసితులకు దేశంలో ఇప్పటివరకు ఏ ప్రాజెక్టుకు ఇవ్వనటువంటి పరిహారాన్ని ఇప్పించానని, ప్రతిపక్షాలు కాళ్లలో కట్టె పెట్టినట్టుగా అనవసరమైన కేసులు వేయించిన కేసులన్నీ వీగిపోయాయని ఎన్నికల తర్వాత గౌరవెల్లి ప్రాజెక్టును ప్రారంభిస్తామని ఎమ్మెల్యే సతీష్ కుమార్ పునరుద్ఘాటించారు. అభివద్ధి నిరోధకులైన కాంగ్రెస్, బిజెపి, కమ్యూనిస్టు పార్టీలకు ప్రజలందరూ తమ ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# బెదిరింపులకు బీజేపి కార్యకర్తలు భయపడరు

- కొత్త పింఛన్లు రావాలంటే బిఆర్ఎస్ పోవాలె
- ప్రొసీడింగ్‌లు ఇచ్చి నిధులు ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు
- నేను మాయమాటలు చెప్పను
- మరో అవకాశమిస్తే దుబ్బాకను మరింత అభివృద్ధి చేస్తా
- దుబ్బాక బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు





దుబ్బాక/దుబ్బాక టౌన్, నవంబర్ 11, మనం న్యూస్: బెదిరిస్తే భయపడే కార్యకర్తలు బీజేపి వారు కాదని, ఆనాడు తుపాకుల రాజ్యం ఉన్నప్పుడే నక్సలైట్లు బెదిరించినా భయపడకుండా బీజేపి జెండాను ఎతుకున్న నాయకులు బీజేపి వారని, బిఆర్ఎస్ నాయకులు ఎన్ని దౌర్జన్యాలకు దిగినా ఎదుర్కొనే సత్తా ఉందని దుబ్బాక బీజేపి అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. శనివారం దుబ్బాక మండలంలోని పెద్దగుండవెల్లి గ్రామంలోని ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెరాస దౌర్జన్యాలకు తెరపడాలంటే బీజేపిని గెలిపిస్తేనే అది సాధ్యమవుతుందని, తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తే నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయనుకున్నారు కానీ కేసీఆర్ కుటుంబంలోనే ఉద్యోగాలొచ్చాయన్నారు. బీజేపికి ఓటేస్తే పెన్షన్‌లు, డబుల్ బెడ్‌రూమ్‌లు రావని బిఆర్ఎస్ నాయకులు ప్రజలను బెదిరిస్తున్నారని, వారెన్ని బెదిరింపులకు పాల్పడినా బెదిరేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు. పెద్దగుండవెల్లి గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్‌లను తమ ఇష్టమైన వారికి బిఆర్ఎస్ నాయకులు పంపిణీ చేస్తున్నారని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అర్హులైన వారికే డబుల్ బెడ్‌రూమ్‌లు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. వృద్ధులకు, వికలాంగులకు కొత్త పెన్షన్‌లు రావాలంటే రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఓడిపోతేనే సాధ్యమన్నారు. గెలిచినప్పటి నుండి అనునిత్యం ప్రజల మధ్యనే ఉన్నానని, ఎన్నికలు వచ్చినపుడు మాత్రమే వచ్చి మాయ మాటలు చెప్పే వ్యక్తిని కానన్నారు. క్వాటర్ సీసాలు కావాలంటే బిఆర్ఎస్‌కు ఓటేయాలని, అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం కావాలంటే బీజేపికి ఓటేయాలన్నారు. గ్రామాల్లో ఏ ఒక్కరికి కూడా దళితబంధు రాలేదని, దళితబంధు పేరుతో కేసీఆర్ దళితులను మోసం చేశాడన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 17 శాతం ఉన్న మాదిగ సోదరులకు ఏ ఒక్కరికి కూడా మంత్రి పదవి ఇవ్వలేదని, దీన్నిబట్టే బిఆర్ఎస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీ అని అర్థమవుతుందన్నారు. ధర్మారం నుండి దుంపలపల్లి మీదుగా బల్వంతాపూర్ వరకు నేను గెలిచాకే రూ. 4 కోట్ల కేంద్ర నిధులతో రోడ్డును మంజూరు చేయించానన్నారు. గెలిచిన మూడేండ్లలోనే దుబ్బాకకు నూతన బస్టాండ్‌ను, వంద పడకల ఆసుపత్రిని, నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్‌లను పేద ప్రజలకు పంపిణీ చేశానని, మరొక్కమారు గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గత ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుల సంఘాలకు ప్రొసీడింగ్‌ల పేరుతో మాయమాటలు చెప్పారని, కానీ నేటి వరకు ఏ ఒక్క కులసంఘానికి కూడా నిధులు రాలేవన్నారు. నేడు మరోమారు అదే డ్రామాకు తెర లేపుతున్నారని, వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. గ్రామాల్లో ఉన్న బీజేపి లీడర్లను ఎత్తుకుపోయి ఓట్లు వేయించుకుంటామని బిఆర్ఎస్ నాయకులు బెదిరిస్తున్నారని, పది మందిని ఎత్తుకుపోయినా, వంద కేసులు పెట్టినా దుబ్బాకలో బీజేపి గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా దుబ్బాక ప్రజలు బీజేపి వైపే ఉన్నారని, ఈ ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు అంబటి శివప్రసాద్ గౌడ్, ఎంపిటిసి పరికి రవి గౌడ్, బూత్ అధ్యక్షులు మల్లారెడ్డి, సంతోష్‌రెడ్డి, కనకయ్య, శక్తి కేంద్రం ఇంచార్జ్ నిమ్మ సంజీవరెడ్డి, బీజేపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### పార్టీలోకి చేరికలు

దుబ్బాక మండలం గంభీర్‌పూర్‌కు చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రఘునందన్‌రావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.

## అయ్యో పాపం అంటే ఐదేళ్లు వెనక్కి పోతాం

- మాయ మాటలు నమ్మి మోసపోకూడదు
- మూడోసారి తెలంగాణలో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం
- ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి





టేకుమట్ల, నవంబర్ 11, మనం న్యూస్ : అయ్యో పాపం అంటే ఐదేళ్ల వెనక్కి పోతామని భూపాలపల్లి నియోజకవర్గ అభివద్ధి కోసం వేలకోట్ల నిధులు తీసుకువచ్చి అహర్నిశలు కషి చేశానని మళ్లీ ఆశీర్వదించి గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రాఘవపూర్, గర్మిళ్లపల్లి, వెలిశాల, రామకష్ణాపూర్ వి బుర్నపల్లి, ద్వారకపేట, వెంకట్రావుపల్లి గ్రామాలలో ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి కి కోలాట బందాలు, మహిళలు, బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ ఓట్ల కొరకు గ్రామాలలోకి వచ్చే మాయదారి పార్టీల మాటలు నమ్మి మోసపోకూడదు అన్నారు. రాష్ట్రంలో మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దేశంలోనే 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. పనిచేస్తున్న ప్రభుత్వానికి పట్టం కట్టాలని గ్రామాల ప్రజలు గ్రామాలలో చర్చ పెట్టుకోవాలని ఏ పార్టీకి ఓటు వేస్తే అభివద్ధి జరుగుతుంది, ఏ పార్టీని గెలిపిస్తే సంక్షేమ పథకాలు అందుతాయని ప్రజలు ఆలోచన చేయాల్సిన సమయం వచ్చింది అన్నారు. ఆశ కోసం వచ్చే నాయకులను తిరస్కరించి ఆశయం కోసం పనిచేసే వారిని ఎన్నుకోవాలన్నారు. ప్రతి కుటుంబానికి కెసిఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని గుర్తు చేశారు. కళ్యాణ లక్ష్మి పథకంతో పేదింటి ఆడపిల్లకు మేనమామ అయ్యాడన్నారు. రైతుబంధుతో రైతు బాంధవుడు అయ్యాడని, రైతు చనిపోతే రైతు కుటుంబానికి అండగా ఉంటూ రైతు బీమా అందిస్తూ రైతు కుటుంబానికి భరోసా కల్పించారన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన రైతుబంధు 16 వేలు, 5 లక్షల రైతు బీమా, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతికుటుంబానికి 5 లక్షల బీమా, అన్నపూర్ణ పథకం ద్వారా అందరికీ సన్నబియ్యం, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలంతో పాటుగా ఇండ్ల మంజూరు, అగ్రకులాల నిరుపేద విద్యార్థులకు నియోజకవర్గానికి గురుకుల నిర్మాణం, ఆసరా పెన్షన్ 5016 దివ్యాంగులకు దశలవారీగా పింఛన్ 6 వేలు, అర్హులైన పౌరులందరికీ కేసీఆర్ ఆరోగ్యారక్ష పథకం కింద ఆరోగ్య భీమా పరిమితి15 లక్షలకు పెంపు, అర్హులైన పేద మహిళలకు సౌభాగ్య లక్ష్మీ పథకం కింద 3 వేలు, సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివద్ధి పథంలో నడవాలంటే మరొకసారి అవకాశం కల్పించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి, ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు సంగి రవి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గునిగంటి మహేందర్ గౌడ్ అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మ వెంకన్న కొడుకుగా వచ్చాను ఆశీర్వదించండి

- రూపాయి ఖర్చు లేకుండా ఉచిత వైద్యం
- భార్యభర్తలిద్దరికీ పెన్షన్
- మనుషులను చంపే సంపాదన మనకేందుకు
- బీజేపీకి ఒక్క అవకాశమివ్వండి
- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి





హుస్నాబాద్, నవంబర్ 11, (మనం న్యూస్): ఈ ప్రాంతానికి సుపరిచితుడు మా నాన్న బొమ్మ వెంకన్న అని ఆయన కొడుకుగా మీ ముందుకు ఎమ్మెల్యే అభ్యర్థిగా వచ్చాను ఒక్కసారి ఆశీర్వదించి నన్ను గెలిపించాలని బిజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు. మండలంలోని నాగారం, మడద, మహ్మదాపూర్, రాములపల్లి గ్రామాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మ శ్రీరామ్‌కు గ్రామ ప్రజలు మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. ఆనంతరం బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ అధికారంలోకి వస్తే గ్రామాల్లోని బెల్ట్‌షాపులను తీసేస్తామన్నారు. పేదల పిల్లలకు నాణ్యమైన ఉచిత ఇంగ్లీష్ మీడియం విద్యను అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబానికి రూపాయి ఖర్చు లేకుండా ఉచితం వైద్యం అందిచే జిమ్మేరు బీజేపీ సర్కార్‌దేనని ఆయన స్పష్టం చేసారు. బెల్ట్‌షాపులను గ్రామాల్లో పూర్తిగా నివారిస్తామని, మనుషులను చంపే సంపాదన మనకు అవసరమా అంటూ ఆయన ప్రశ్నించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అండతో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించే బాధ్యత తమదన్నారు. తమ యావ, తమ చూపు పేదవాళ్ళవైపేనని ఆయన తెల్చి చెప్పారు. ఈ కురుక్షేత్రంలో కౌరవుల పై విజయం మనదేనని, ప్రజలు ధర్మం వైపే ఉంటారని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో కోతుల బాధను తొలగించడానికి చర్యలు చేపడుతామని ఆయన హామీ ఇచ్చారు. నేను బొమ్మ వెంకన్న తనయుడిని బొమ్మ శ్రీరామ్‌ని అని బీజేపీ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నాను అన్నారు. గతంలో కాంగ్రెస్, టీడీపీ, బీఆర్ఎస్‌లకు అవకాశమిచ్చారు ఈ సారి బీజేపీకి అవకాశమివ్వాలని ఆయన కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉందని రాష్ట్రంలో కూడా బీజేపీ అధికారంలోకి వస్తే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. నియంతృత్వ కుటుంబ పాలనకు చరమగీతం పాడుతామన్నారు. మన కొడుకులకు, బిడ్డలకు ఉద్యోగాలు రావాలంటే బీజేపీ అధికారంలోకి రావాల్సిందేనని అన్నారు. పరీక్షలు కూడా సరిగా నిర్వహించలేని బీఆర్ఎస్ సర్కార్‌ను సాగనంపాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షుడు విద్యాసాగర్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## కొయ్యూరులో బిఆర్ఎస్ పార్టీ ఇంటింట ప్రచారం



మల్హర్, నవంబర్ 11, మనం న్యూస్ : మండలంలోని కొయ్యూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం లో బాగంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఎండి తాజోద్దీన్ గ్రామ సర్పంచ్ సిద్ది లింగమూర్తి, గ్రామ శాఖ అద్యక్షులు శేకర్, ఎస్టీ సెల్ అద్యక్షులు రమేష్, బూత్ కన్వీనర్ రవి, వార్డు సభ్యులు లక్ష్మీనారాయణ, సరిత చందర్, నరేష్, సాగర్ శ్రీకాంత్, కిష్టయ్య, వికాస్ రాజ్, బాపు, నాగరాజు కార్యకర్తలు పాల్గొన్నారు

## మాదిగల విశ్వరూప సభకు తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు



బచ్చన్నపేట, నవంబర్ 11, మనం న్యూస్ : శనివారం మందకష్ణ మాదిగ ఆదేశాల మేరకు సికింద్రాబాద్ పెరేడ్ మైదానంలో జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు బయలుదేరారు బచ్చన్నపేట ఎమ్మార్పీఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్ మాదిగ, జిల్లా కార్యదర్శి ఆల్వాల రాజు మాదిగ, సీనియర్ నాయకుడు అలవాల నర్సింగరావు మాదిగ, పడమటి కేశవపూర్ సర్పంచ్ గిద్దల రమేష్ మాదిగ, మాజీ సర్పంచ్ గంధమల్ల ఇస్తారు మాదిగ, మాజీ మండల అధ్యక్షుడు అనిల్ మాదిగ, సీనియర్ నాయకులు పైసా ప్రసాద్ మాదిగ, కర్రె నరేష్ మాదిగ, అల్వాల రాజేష్ మాదిగ, వేచర్ని వెంకటేష్ మాదిగ, గోపాల్ మాదిగ, కర్రే భాస్కర్ మాదిగ తదితరులు వున్నారు.

## మొగుళ్ళపల్లి మండలంలో ఖాళీ అవుతున్న బిఆర్ఎస్

మొగుళ్ళపల్లి, నవంబర్ 11, మనం న్యూస్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో అధికార బిఆర్ఎస్ పార్టీ రోజు రోజుకు ఖాళీ అవుతుంది. ఉద్యమ ప్రస్థానం నుండి తెలంగాణ రాష్ట్ర సమితిలో పనిచేసిన ఉద్యమ నాయకులకు జరుగుతున్న అవమానాలను భరించలేక బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి ఉప్పొంగే వరదల కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఈ క్రమంలో శనివారం మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన అధికార బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఏలేటి నరసింహారెడ్డి నాయకత్వంలో సుమారు 50 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడారు. సబ్బండ కులాల హక్కుల సాధన కోసం సాధించుకున్న తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం అధికార పీఠం ఎక్కి తెలంగాణ సంపదనంతా దోచుకుంటూ.. రాష్ట్రంలోని యువతను నిర్వీర్యం చేస్తూ, విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించకుండా విద్యార్థి, యువకులను తాగుబోతులుగా మార్చుతూ. ప్రశ్నించే తత్వం నుండి బానిసలను చేసుకుంటున్నా ఈ కల్వకుంట్ల కుటుంబాన్ని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఎల్దండి శేఖరయ్య, ఎల్దండి రాజు, ఎల్దండి వెంకటేష్, ఎల్దండి నారాయణ, ఎల్దండి అంకూస్, నాగలగాని రాజు, గైకోటి శ్రీనివాస్ లున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మొగుళ్ళపల్లి టౌన్ అధ్యక్షుడు క్యాతరాజు రమేష్, నాయకులు గుండారపు తిరుపతి, మోటె కిషన్ రావు, ఎండి రఫీ తదితరులు పాల్గొన్నారు.

# పరువూ పాయే.. ఫస్ట్ ర్యాంకూ పాయే..!



• పాక్ సారథికి ఉద్వాసన తప్పదా?

భారత్ వేదికగా జరుగుతున్న వన్డే వరల్ కప్లో భారీ అంచనాలతో బరిలోకి దిగిన పాకిస్తాన్.. మరోసారి పేలవ ప్రదర్శనతో లీగ్ స్టేజ్కే పరిమితమైంది. వన్డే ప్రపంచకప్లో సెమీఫైనల్స్కు క్వాలిఫై కాకపోవడం ఆ జట్టుకు ఇది వరుసగా ఆరోసారి. 1999 తర్వాత దాయాది జట్టు లీగ్ దశ దాటలేదు. పాక్ వైఫల్య ప్రదర్శన సారథి బాబర్ ఆజమ్ మెడకు చుట్టు కుంది. నిన్నా మొన్నటిదాకా వన్డేలలో నెంబర్ వన్ బ్యాటర్‌గా ఉన్న బాబర్.. ఆ ర్యాంకుతో పాటు తన చెత్త ఆటతీరుతో పరువు కూడా పోగొ ట్టుకుంటున్నాడు.

సోషల్ మీడియాలో బాబర్ను అతడి ట్రోలర్స్ 'జింబాబర్' అని పిలుస్తుంటారు. అంటే జింబాబ్వే, నేపాల్, నెదర్లాండ్స్ వంటి చిన్న జట్లపై ఆడుతూ, పీసీబీ తయారుచేసే ఫ్లాట్ పిచ్ల మీద తప్ప మిగతా చోట ఆడలేడని అతడిపై ఉన్న ప్రధాన విమర్శ. షోయబ్ అక్తర్, షాహిద్ అఫ్రిదితో పాటు పలువురు పాకిస్తాన్ మాజీ క్రికెటర్లు బహిరంగంగానే బాబర్ ఈ కామెంట్స్ చేస్తారు. ఈ మెగా టోర్నీలో విమర్శకుల ఆరోపణ లను నిజం చేసేలా సాగింది బాబర్ ప్రదర్శన. ఈ టోర్నీలో బాబర్ స్కోర్లు 5, 10, 50, 18, 74, 50, 9, 66, 38గా ఉన్నాయి. నాలుగు అర్ధసెంచరీలు చేసినా అవి పాకిస్తాన్‌ను కాపాడ లేకపోయాయి. ఇక కెప్టెన్గా బాబర్ జట్టును నడిపించిన తీరుపై పాక్ మాజీలు కారాలు మిరియాలు నూరుతున్నారు. ఏ బౌలర్ను ఎప్పుడు వాడాలో బాబర్కు తెలియదని, వ్యూహాల పరంగా అతడికి జీరో నాలెడ్జ్ ఉందంటూ విమర్శల వర్షం కురుస్తోంది.

## ఫస్ట్ ర్యాంకు గోవిందా..

పాకిస్తాన్ ఓడినా గెలిచినా తనకు సంబంధం లేదన్నట్టుగా తాను మాత్రం వరల్ నెంబర్ వన్ ర్యాంకు గురించే ఆడతాడనేది బాబర్ మీదున్న ప్రధాన విమర్శ. ఈ టోర్నీలో బాబర్ ప్రదర్శన వన్డేలలో అతడి స్థానాన్ని కూడా దిగజార్చింది. బాబర్ను అధిగమించిన టీమిండియా యువ ఓపెనర్ శుభ్మన్ గిల్.. నెంబర్ వన్ స్థానానికి దూసుకొచ్చాడు.

## భారీ టోర్నీలలో బొక్క బోర్లా

ఇక బాబర్ సారథ్యంలో భారీ టోర్నీలలో పాకిస్తాన్ వరుసగా విఫలమవుతుండటాన్ని ఆ దేశ అభిమానులు జీర్ణించు కోలేకపోతున్నారు. బాబర్ సారథ్యంలో 2021 టీ20 వరల్ కప్లో సెమీస్, 2022 టోర్నీలో ఫైనల్ చేరిన పాకిస్తాన్ తుది మెట్టు ముందు బోల్తా కొట్టింది. 2022 ఆసియా కప్ ఫైనల్లో లంక చేతిలో ఓడింది. ఈ ఏడాది వరల్ టెస్ట్ ఛాంపియన్షిప్ కు క్వాలిఫై కాలేకపోయిన పాక్.. ఇటీవలే ముగిసిన ఆసి యా కప్ సూపర్-6 స్టేజ్లోనే నిష్క్రమించింది. తాజాగా వన్డే వరల్ కప్‌లో సైతం లీగ్ దశలోనే ఇంటికి చేరింది. కొద్దిరోజుల క్రితమే పాకిస్తాన్ క్రికెట్ టీమ్ కెప్టెన్సీ మార్పుపై హింట్ ఇచ్చిన పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ).. రాబోయే రోజుల్లో ఆ ప్రక్రియను వేగవంతం చేయనున్నట్టు తెలుస్తు న్నది. ఇప్పటికే కెప్టెన్సీ రేసులో షహీన్ షా అఫ్రిది, మహ్మద్ రిజ్వాన్లతో పాటు ఫకర్ జమాన్ పేరు కూడా వినిపిస్తున్న నేపథ్యంలో త్వరలోనే పాక్ సారథి మార్పు ఉండొచ్చునన్న ఊహాగానాలు ఊపందుకున్నాయి.

# మార్ష్ వీరవిహారం.. ఆసీస్ ఘన విజయం..




వన్డే వరల్ కప్లో ఆస్ట్రేలియా వరుసగా ఏడో విజయాన్ని నమోదు చేసింది. పూణేలోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియం వేదికగా బంగ్లాదేశ్తో ముగి సిన మ్యాచ్లో ఆసీస్.. 8 వికెట్ల తేడాతో ఘనవిజయం నమోదు చేసింది. బంగ్లాదేశ్ నిర్దేశించిన 307 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్.. 44.4 ఓవర్లలోనే ఛేదిం చింది. ఇటీవల అఫ్గానిస్తాన్‌పై గ్లెన్ మ్యాక్స్వెల్ విధ్వంసాలు మరిచిపోకముందే ఈ మ్యాచ్లో ఆసీస్ స్టార్ బ్యాటర్ మిచెల్ మార్ష్.. 132 బంతుల్లోనే 17 బౌండరీలు, 9 భారీ సిక్సర్ల సాయంతో 177 పరుగులు చేసి అజేయంగా నిలిచి అభిమానులను అలరిం చాడు. డేవిడ్ వార్నర్ (61 బంతుల్లో 53, 6 ఫోర్లు), స్టీవ్ స్మిత్ (64 బంతుల్లో 63 నాటౌట్, 4 ఫోర్లు, 1 సిక్స్)లు రాణించారు. భారీ ఛేదనలో ఆసీస్.. మూడో ఓవర్లోనే ఓపెనర్ ట్రావిస్ హెడ్ (10) వికెట్ను కోల్పోయింది. బంగ్లా దేశ్కు ఇదొక్కటే కాస్త సంతోషించే విషయం. ఆ తర్వాత వార్నర్, మార్ష్‌లు రెండో వికెట్కు 122 పరుగులు జోడించారు. వార్నర్ నిష్క్రమించినా.. మార్ష్ బంగ్లాదేశ్ బౌలర్లను చితక్కొట్టాడు. 37 బంతుల్లోనే అర్ధ సెంచరీ చేసిన మార్ష్.. 87 బంతు ల్లో సెంచరీ పూర్తి చేశాడు. సెంచరీ తర్వాత మార్ష్ వీరవిహారం మరో స్థాయికి వెళ్లింది. దొరికిన బంతిని దొరికినట్టు బౌండరీ లైన్ దాటించిన మార్ష్.. 117 బంతుల్లోనే 150 పరుగుల మార్కు దాటాడు. మరో ఎండ్లో స్మిత్ కూడా రెచ్చిపోవడంతో ఆసీస్ స్కోరుబోర్డు రాకెట్ వేగాన్ని తలపించింది. ఈ ఇద్దరూ బాదడంతో ఆసీస్ లక్ష్యాన్ని 44.4 ఓవర్లలోనే ఛేదించింది.

# దంచికొట్టిన ఇంగ్లండ్.. హుగ్లీ నదిలో కలిసిన పాక్ సెమీస్ ఆశలు



వరల్ కప్ సెమీస్ రేసులో నిలవాలంటే భారీ విజయం సాధించా ల్సిన పాకిస్తాన్కు ఇంగ్లండ్ షాకిచ్చింది. టాస్ గెలిచినప్పుడే పాకిస్తాన్ సెమీస్ ఆశలు కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్‌కు సమీపంలోనే పారుతున్న హుగ్లీ నదిలో కలవగా.. తాజాగా టోర్నీ ఆసాంతం అత్యంత చెత్త బ్యాటింగ్‌తో విఫలమైన ఇంగ్లండ్ ఈ మ్యాచ్లో దంచికొట్టి బాబర్ సేన ఆశలపై భారీ వర్షమే కురిపించింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్.. 9 వికెట్ల నష్టానికి 337 పరుగుల భారీ స్కోరు చేసింది. ఇప్పుడు ఈ టార్గెట్ను పాకిస్తాన్ 6.1 ఓవర్లలోపు ఛేదించాలి. ఇప్పటికే సెమీస్ రేసు నుంచి నిష్క్రమించిన పాక్.. ఈ మ్యాచ్లో గెలిచినా ఓడినట్టే..! ఈడెన్ గార్డెన్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్కు శుభారంభమే దక్కింది. ఈ టోర్నీ మొత్తం విఫలమైన జానీ బెయిర్ స్టో (61 బంతుల్లో 59, 7 ఫోర్లు, 1 సిక్స్), డేవిడ్ మలన్ (39 బంతుల్లో 31, 5 ఫోర్లు)లు తొలి వికెట్కు 82 పరు గులు జోడించారు. వన్డే వరల్ కప్లో ఇంగ్లండ్కు ఇదే బెస్ట్ ఓపెనింగ్ పార్ట్నర్ షిప్ కావడం గమనార్హం. ధాటిగా ఆడుతున్న ఈ జోడీని ఇఫ్తికార్ విడదీశాడు. ఇఫ్తికార్.. మలన్ను ఔట్ చేయగా బెయిర్ స్టోను హరీస్ రౌఫ్ పెవిలియన్ చేర్చాడు.

అనంతరం క్రీజులోకి వచ్చిన బెన్ స్టోక్స్ (76 బంతుల్లో 84, 11 ఫోర్లు, 2 సిక్సర్లు0, జో రూట్ (72 బంతుల్లో 60, 4 ఫోర్లు) మూడో వికెట్కు 132 పరుగులు జోడించారు. ఈ ఇద్దరూ రన్ రేట్ ఆరుకు పడి పోకుండా జాగ్రత్తపడ్డారు. స్టోక్స్ దూకుడుగా ఆడగా రూట్ నిదానంగా బ్యాటింగ్ చేశాడు. అయితే ధాటిగా ఆడే క్రమంలో స్టోక్స్ను షాహిన్ అఫ్రిది 40వ ఓవర్లో తొలి బంతికే బౌల్ చేశాడు. రూట్ రనౌట్ అయ్యా డు. ఆఖర్లో జోస్ బట్లర్ (18 బంతుల్లో 27, 3 ఫోర్లు, 1 సిక్సర్), హ్యారీ బ్రూక్ (17 బంతుల్లో 30, 2 ఫోర్లు, 2 సిక్సర్లు), డేవిడ్ విల్లే (5 బంతు ల్లో 15, 2 ఫోర్లు, 1 సిక్సర్) ధాటిగా ఆడి ఇంగ్లండ్ స్కోరును 330 మార్కు దాటించారు. పాక్ బౌలర్లలో హరీస్ రౌఫ్ మూడు వికెట్లు తీయ గా షహీన్ అఫ్రిది రెండు వికెట్లు పడగొట్టినా భారీగా పరుగులిచ్చారు.



# రష్మిక డీప్ ఫేక్ వీడియోపై చిన్మయి సంచలన వ్యాఖ్యలు?

ప్రస్తుతం ఎక్కడ చూసిన రష్మిక మందన్న ఫేక్ వీడియో గురించి వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటె లిజెన్స్ పరిజ్ఞానా న్ని ఉపయోగించి డీప్ ఫేక్ వీడియోలను రూపొందించడం చాలా సులభం కావడంతో జరా పటేల్ అనే యువతి వీడియోలో, రష్మిక ఫేస్‌ను సూపర్మోస్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. రష్మిక మందన్న డీప్ఫేక్ వీడియో అని సామాన్యులెవ రూ తెలుసుకోలేని విధంగా చాలా పర్ఫెక్ట్‌గా చేశారు. దీనిపై అమితాబ్ బచ్చన్, నాగ చైత న్య సహా పలువురు ప్రము ఖులు స్పందించి ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని కోర గా తాజాగా సింగర్ చిన్మయి శ్రీపాద చేసిన వ్యాఖ్యలు మాత్రం కలకలం రేపుతున్నాయి. గార్బే జ్ లాజిక్ అలెర్ట్ అంటూ ఒక పోస్టు పెట్టిన ఆమె రష్మిక పేరు వాడకుండా ఆ నటి మామూ లుగానే ఎక్స్ పోజింగ్ చేస్తుంది, ఆమె వేసుకునే బట్టలు అన్నీ కనిపించేలానే ఉంటాయి. ఇప్పుడు మార్ఫ్ అయిన వీడియోల గురించి డ్రామా చేయాల్సిన అవసరం లేదని పేర్కొంది. అయితే ఈ వీడియో వైరల్ అయిన మొదటి రోజున మాత్రం అయితే ఇలా ఫేక్ పిక్చర్స్ క్రియేట్ చేయడం వల్ల సెలబ్రిటీలే కాకుండా సామాన్యులు కూడా ఇబ్బంది పడుతున్నారని, ఏఐ టెక్నాలజీని ఉపయోగించి మహిళలను దోచుకోవడం, బ్లాక్మెయిల్ చేయడం, అత్యాచారం చేయడం వంటి చర్యలకు పాల్పడే అవకాశం ఉందని పేర్కొంది. అంతేకాక అప్పుడు కూడా రష్మిక కోసం వాడిన అమ్మాయి బాగానే ఉందా లేదా అని తనకు అనుమానం ఉందని కూడా చెప్పుకొచ్చింది. రష్మిక మందన్న డీప్ ఫేక్ వీడియో ఒరిజినల్ వీడియో బ్రిటీష్ ఇండియన్ జారా పటేల్ ది. జరా లిఫ్ట్‌లోకి దిగిన వీడియోలో జరా పటేల్ ముఖానికి రష్మిక ముఖాన్ని జోడించారు.

మనం సినిమా
manamcinema



# నటుడు చంద్రమోహన్ మృతి టాలీవుడ్‌లో విషాదం

టాలీవుడ్ చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ సీనియర్ నటుడు చంద్రమోహన్ మ తి చెందారు. ప్రస్తుతం ఆయన వయసు 82. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న సినీ ప్రముఖులు చంద్రమోహన్ మృతికి సంతాపం తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఇక ఆయన అంత్యక్రియలు సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. 1942 మే 23న కృష్ణా జిల్లా పమిడి ముక్కలలో ఆయన జన్మించారు. చంద్రమోహన్ అసలు పేరు మల్లంపల్లి చంద్రశేఖర్. బాపట్లలో బీఎస్సీ పూర్తి చేశారు. ఆ తర్వాత ఏలూరులో పని చేశారు. సినిమాల్లో నటించాలనే ఉత్సాహంతో మద్రాసు వెళ్లి ప్రయత్నాలు మొదలు పెట్టారు. 1966లో 'రంగులరాట్నం' చిత్రంతో సినీరంగ ప్రవేశం చేశారు. అప్పటి నుంచి నటుడిగా, సహాయనటుడిగా, హాస్య నటుడిగా, క్యారెక్టర్ యాక్టర్గా ఎన్నో వైవిధ్యమైన పాత్రల్లో నటించి మెప్పించారు. మొత్తం 932కిపైగా చిత్రాల్లో నటించారు. హీరోగా సుమారు 175 సినిమాలకు పైగా చేశారు. ప్రధానంగా కామెడీ పాత్రల ద్వారానే ఆయన విశేష ప్రేక్షకాదరణ పొందారు. ఆయన నటనకు గానూ రెండు ఫిల్మ్‌ఫేర్, ఆరు నంది అవార్డులు వరించాయి.

# లంగా ఓణీలో మెరిసిపోతున్న జాన్వీ, ఖుషి కపూర్..



అలనాటి తార దివంగత నటి శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ గురించి కొత్తగా పరిచయాలు అవసరం లేదు. బాలీవుడ్లో చేసినవి కొన్ని సినిమాలైనా.. తనదైన గ్లామర్ మరియు యాక్టింగ్తో యూత్కు ఆరాధ్య హీరోయిన్ అయింది. అయితే ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి చాలా కాలమే అయినా ఈ భామకు సరైన బ్రేక్ రాలేదు. కానీ మంచి నటిగా మాత్రం నిరూపించు కుంది. ఇక ప్రస్తుతం టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ హీరోగా వస్తున్న దేవర చిత్రంలో కథనాయికగా నటిస్తుంది. అయితే ఎప్పుడు వెస్టర్న్ డ్రెస్‌లలో కనిపించే జాన్వీ తాజాగా సాంప్రదాయ లుక్లో కనిపించింది. దీపావళి పండగ సంద ర్భంగా బాలీవుడ్ నిర్మాత కరణ్ జోహార్ ఇచ్చిన పార్టీలో జాన్వీ కపూర్ ఈమె సోదరి ఖుషి కపూర్ లంగా ఓణీలో మెరిసిపోతూ ఫోటోలకు ఫోజులిచ్చారు. జాన్వీ.. ఊదా రంగు కలర్‌లో, ఖుషి లైట్ గ్రీన్ అండ్ పింక్ కలర్ ఓట్‌ఫిట్‌లో మెరిశారు. కాగా.. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు దేవర సినిమా నుంచి రీసెంట్‌గా లంగా ఓణీలో విడుదలైన జాన్వీ కపూర్ లుక్ అభిమానులను బాగా ఆకట్టుకుంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Nava Telangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godhavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar. 505001, Telangana. Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2017/73893. E-mail Id: editor@manamnews.com.